teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 413 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 26 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలి

### కేంద్ర గృహనిర్మాణ, పట్టణ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేసిన రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ, జూన్ 25 (తీన్మార్ న్యూస్): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో తెలంగాణకు బీఎల్‌సీ మోడల్‌లో 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. నిరుపేదలకు వారి సొంత స్థలాల్లో 25 లక్షల ఇళ్లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర మంత్రికి వివరించారు.

మిగతా 2 లో



### డీలక్స్ బస్సుల్లో మహిళలు ప్రయాణించినట్లైతే

## కాస్ట్లీ గిఫ్ట్స్

మహిళలను డీలక్స్ బస్సుల వైపు మళ్లింపుకు ఆర్టీసీ ప్రయత్నాలు

.. వివరాలు 2లో



### కేసీఆర్ కు తెలంగాణ

## హైకోర్టులో ఊరట

విచారణపై స్టే విధిస్తూ న్యాయస్థానం ఆదేశాలు

.. వివరాలు 2లో



## ప్రచారంలో నీతులు.. ప్రభుత్వంలో నీతిమాలిన పనులా

ఒక పార్టీ తరపున గెలిచి మరో పార్టీలో చేరడం నేరం

.. వివరాలు 2లో



### ఆందోళన కలిగిస్తోన్న అమెరికాలో

# ఉద్యోగాల కోత




నెరవేరని మేకిన్ ఇండియా సంకల్పం
దేశీయ ఉత్పత్తులకు దక్కని ప్రోత్సాహం
చిన్నతరహా పరిశ్రమలను ఆదుకుంటేనే మేలు

తెలంగాణ బ్యూరో, జూన్ 25 (తీన్మార్ న్యూస్): అమెరికాలో ఉద్యోగాల కోత ఆందోళన కలిగిస్తున్న వేళ ..నిరుద్యోగులకు భరోసా కల్పించేలా భారత ప్రభుత్వం పథకాలు అమలుచేయాలి. పట్టాలు చేతబట్టుకుని వెల్లిన వారు మళ్లీ బ్యాగు సర్దుకుని వచ్చే దుస్థితి వచ్చింది. చెప్పాపెట్టకుండా అనేక కంపెనీల్లో ఉద్యోగులను

మిగతా 2 లో




# నేడే లోక్‌సభ స్పీకర్ ఎన్నిక

### పదవికి పోటీలో ఎంపీ ఓం బిర్లా - మరోవైపు, కూటమి కాంగ్రెస్ ఎంపీ కె సురేష్

ఎన్డీయేకు చెందిన ఓం బిర్లా, ఇండియా బ్లాక్‌కు చెందిన కె. సురేష్‌లు ఈ పదవికి పోటీలో ఉన్నారు. 18వ లోక్‌సభకు స్పీకర్‌ను నేడు ఎన్నుకోనున్నారు. గత లోక్‌సభలో స్పీకర్‌గా పనిచేసిన బీజేపీ సీనియర్ ఎంపీ ఓం బిర్లా ఈసారి కూడా ఎన్డీఏ అభ్యర్థిగా ఉన్నారు.

న్యూ ఢిల్లీ, జూన్ 25 : మరోవైపు, ప్రతిపక్ష భారత కూటమి కాంగ్రెస్ ఎంపీ కె సురేష్‌ను ఈ పదవికి పోటీకి దింపింది. నేడు ఎన్నికలు జరగనున్న స్పీకర్ పదవికి మంగళవారం ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. తీవ్రమైన చర్చలు జరిగినప్పటికీ, ప్రభుత్వం మరియు ప్రతిపక్షాలు ఈ పదవి కోసం ఏకాభిప్రాయం సాధించలేకపోయాయి. లోక్‌సభ స్పీకర్‌ను ఏకగ్రీవంగా, ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు స్పీకర్ పదవికి ఎన్నికలు జరగలేదని, లోక్‌సభ స్పీకర్ పేరుపై ఏకాభిప్రాయం కోసం ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల ఫ్లోర్ లీడర్‌లతో మాట్లాడిందన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు షరతులు విధించి డిప్యూటీ స్పీకర్ పదవిని

మిగతా 2 లో




### పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా

## అంగన్‌వాడి అభివృద్ధి

రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ
ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్‌లి
త్రాగునీరు, టాయిలెట్, విద్యుత్ మొదలగు మౌళిక వసతుల కల్పన
జూలై మొదటి వారం నాటికి అంగన్వాడి టీచర్లకు
పూర్వ ప్రాథమిక విద్య బోధనపై శిక్షణ పూర్తి
పిల్లల పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు

.. వివరాలు 2లో

## డ్రగ్స్ రహిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం



మాదక ద్రవ్యాల రవాణాలో ఎవరినీ ఉపేక్షించబోం
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, జూన్ 25 (తీన్మార్ న్యూస్): డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మాదక ద్రవ్యాల రవాణాలో ఎంతటి పెద్దవారు ఉన్న ఉపేక్షించబోమని, ఉక్కుపాదంతో తమ ప్రభుత్వం అణచివేస్తుందన్నారు. డ్రగ్స్ రవాణా చేసే అక్రమార్కుల గుండెల్లో రైల్లు పరుగేత్తించేలా తమ ప్రభుత్వం నిర్ణయాలు

మిగతా 2 లో



### బెస్ట్ పాలసీపై రవాణా శాఖలో కొనసాగుతున్న

## స్టడి టూర్

తెలంగాణ బ్యూరో, జూన్ 25 (తీన్మార్ న్యూస్): రవాణా అధునాతన సాంకేతిక టెక్నాలజీ ఉపయోగించుకొని వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న బెస్ట్ పాలసీపై రవాణా శాఖ అధికారుల ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల్లో స్టడి టూర్ కొనసాగుతుంది. ముఖ్యంగా కేరళ, కర్ణాటక, మహరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలపై నాలుగు బృందాలుగా

మిగతా 2 లో



## ప్రధాన ఆలయాలకు పాలక మండళ్లు నియామకానికి అధిష్టానం యోచన

తెలంగాణ బ్యూరో, జూన్ 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన ఆలయాలకు పాలక మండళ్లు నియమించేందుకు టీపీసీసీ అధిష్టానం యోచిస్తోంది. కార్పొరేషన్ల నామినేటెడ్ పోస్టుల నియామకం మరికొంత ఆలస్యం అవుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ప్రధాన ఆలయాల చైర్మన్ పదవులకోసం సుమారు 200 వందల వరకు

మిగతా 2 లో

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో భేటిఐన తెలంగాణ మంత్రులు



న్యూ ఢిల్లీ, జూన్ 25 (తీన్మార న్యూస్): కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మర్యాధపూర్వకంగా భేటీ అయ్యారు. పార్లమెంట్ లో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ప్రమాణస్వీకారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే సికింద్రాబాద్ ఎంపీ, కేంద్ర బొగ్గు, గనుల

మిగతా 2 లో



## పంచాయతీలకు భవనాలు లేవని కేంద్ర మంత్రికి విన్నవించిన మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో, జూన్ 25 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఢిల్లీకి వెళ్లిన వారిలో మంత్రి సీతక్క కూడా ఉన్నారు. ఈ క్రమంలో మంగళవారం కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ని తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా

మిగతా 2 లో

తీన్మార్
తెలుగు దినపత్రిక

# పార్టీ నిర్మాణంలో లోపమే కొంప ముంచుతుందా...

తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల పరిస్థితి రోజు రోజుకు దారుణంగా తయారవుతోంది. ప్రతిపక్షానికే పరిమితమైన కొంతమంది ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి కారణాలు, దారులు వెతుక్కుంటారు. గతంలో అధికారం అనుభవించిన పార్టీలను తిట్టి ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీల్లోకి జంప్ అయిపోతారు. వైసీపీ, బీఆర్ఎస్ విషయంలో కూడా పరిస్థితి అలాగే ఉంది. ఒకరిద్దరు సహజంగా పార్టీలు మారుతారు. బీఆర్ఎస్ నుంచి ఇప్పటి వరకు ఆరుగురు మాత్రమే పార్టీని వీడారు. మిగిలిన వారంతా కేసీఆర్ తోనే ఉన్నారు. ఇక వైసీపీ విషయానికి వచ్చినట్టు అయితే.. ఇంకా ఫిరాయింపులు మొదలుకాలేదు. అంటే.. పరిస్థితులు మరీ చేతులు దాటిపోయేలా లేవు. కానీ.. బీఆర్ఎస్, వైసీపీ భవిష్యత్ పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దానికి కారణం పార్టీ ఫిరాయింపులో, నేతలు కండువాలు మార్చేస్తారనో కాదు. ఆ పార్టీల అధినేతలు పార్టీ నిర్మాణం విషయంలో చేసిన పొరపాట్లు. గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా పార్టీ బలంగా ఉండేలా కేసీఆర్, జగన్ పార్టీలను నిర్మించలేదు. కేవలం అధికారంలో ఉన్నపుడు హంగులు మాత్రమే అద్దారు. ఇప్పుడు అధికారం పోయిన తర్వాత ఆ హంగులన్ని రాలిపోతున్నాయి. తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. టీడీపీ, కాంగ్రెస్ శ్రేణులను పార్టీలో చేర్చుకుంది. 2014 కంటే ముందు కొన్ని జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి కనీసం బలం లేదు. అలాంటి దగ్గర టీడీపీ నేతలతో ఆ గ్యాప్ నింపుకుంది. అంటే ఇతర పార్టీ నాయకులను తమలో కలుపుకుందే తప్పా.. సొంతగా పార్టీ క్యాడర్ ను తయారు చేసుకోలేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉంది కాబట్టి.. ఆ నేతలు కూడా కేసీఆర్ తో కలిశారు. ఇప్పుడు అధికారం కోల్పోయింది కాబట్టి వాళ్లంతా పక్కచూపులు చూస్తున్నారు. ఇక ఏపీలో వైసీపీ విషయానికి వచ్చినట్టు అయితే.. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ నేతలకు వైసీపీ ఓ వేదికగా కనిపించింది. జగన్ కూడా ఇదే మంచి అవకాశంగా భావించి వచ్చినవారికి వైసీపీ కండువా కప్పేశారు. పార్టీ నిర్మాణం అయిపోయిందని అనుకున్నారే తప్పా.. ఇదే భవిష్యత్‌లో తనకు ప్రమాదంగా మారుతందని అంచనా వేయలేదు. రేపటి రోజున ఏపీలో కాంగ్రెస్ బలపడుతుందని కొంచెం నమ్మకం కలిగినా.. వైసీపీ నేతలంతా హస్తం గూటికి చేరిపోవడం ఖాయం. ఇప్పటికే అదే అభిప్రాయంలో చాలా మంది ఉన్నారు. ఇక టీడీపీ విషయానికి వచ్చినట్టు అయితే.. వైసీపీ, బీఆర్ఎస్ కు పూర్తి భిన్నంగా ఉంటుంది. టీడీపీని చంద్రబాబు బలంగా నిర్మించారు. అందుకే.. 70శాతానికి మించి టీడీపీ ఎమ్మెల్యేల రాజకీయ ప్రస్థానం ఆ పార్టీ నుంచి మొదలవుతుంది. అంటే.. టీడీపీ స్కూల్‌లోనే వాళ్లు ఓనమాలు దిద్దారు. అలాంటి వారు ఒకరిద్దరు పార్టీని వీడి వెళ్లిపోయినా.. మెజారిటీ నేతలు ఉంటారు. అందుకే.. 2004, 2009లో ఓడిపోయినా మళ్లీ 2014లో టీడీపీ గెలిచింది. 2019లో ఓడిపోయినా 2024లో మళ్లీ గెలిచింది. ఎందుకంటే సహజంగానే ప్రాంతీయ పార్టీల్లో నాయకుడే సర్వస్వంగా ఉంటుంది. అందుకు తగ్గట్టుగానే వైఎస్ జగన్ అనే నాయకుడే ఆ పార్టీకి జెండా, ఎజెండా అన్నట్టుగా ప్రజల్లో ప్రచారం కూడా సాగుతుంది సామాన్య జనం కూడా జగన్‌ని గమనంలో ఉంచుకుని మాత్రమే ఆయన పార్టీ గుర్తు ఫ్యాన్‌కు ఓట్లు వేసిన సంగతిని అంతా అంగీకరిస్తారు. వైసీపీ నాయకులు కూడా జగన్‌ను జనం ఆదరించడం వల్లనే తాము గెలిచామని పలు సందర్భాల్లో చెప్పడం గమనార్హం. “ఒక రాజకీయ పార్టీగా వ్యవహరించలేక పోతున్నాయి. గతంలో ఎవరు అధికారంలో ఉన్నా ప్రభుత్వం, పార్టీ రెండు కన్నుల్లా ఉండేవి. ఇప్పుడు పూర్తిగా ప్రభుత్వ వ్యవహారాలకే పరిమితమయ్యారు. ఇలాంటి సమయంలో పార్టీ నిర్మాణం మీద, కార్యకలాపాల మీద దృష్టి కనిపించడం లేదు. ఎన్టీఆర్ మాదిరిగానే జగన్‌కు కూడా సొంత ఛరిష్మా ద్వారా అధికారం దక్కినా ఎన్టీఆర్ తరహాలో ఓ యంత్రాంగాన్ని జగన్ సిద్ధం చేసుకోలేకపోయారనిఅభిప్రాయపడ్డారు. ముగ్గురు, నలుగురు మినహా పాలన, పార్టీ వ్యవహారాలను చక్కదిద్దే వారే కనిపించని స్థితి తెచ్చుకున్నారని ఆయన చెప్పుకొచ్చారు. కరోనా సహా వివిధ కారణాలతో గడిచిన మూడేళ్లుగా స్థానిక ఎన్నికలు మినహా పార్టీల రాజకీయ కార్యాచరణ పెద్దగా కనిపించలేదు. తాజాగా ఇటీవల నియోజకవర్గ ప్లీనరీలు, జిల్లా స్థాయి ప్లీనరీలతో సమావేశాలు నిర్వహించారు. ఆయా సమావేశాల్లో పలువురు తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. ఎమ్మెల్యేలు సైతం కార్యకర్తల సమస్యల గురించి వాపోవాల్సి వచ్చింది. పార్టీ నిబంధనావళిలో కూడా కొన్ని మార్పులకు సిద్ధమయ్యారు. కింజరాపు ఫ్యామిలీ, విజయ నగరం రాజులు లాంటి వారు, అయ్యన్న పాత్రుడు, గోరంట్ల బచ్చయ్య చౌదరి ఇలాంటి వారంతా టీడీపీలోనే రాజకీయ ప్రస్థానాన్ని మొదలు పెట్టారు. అందుకే అంత ఈజీగా పార్టీ మారరు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు ఎన్ని ప్రలోభాలు ఎదురైనా టీడీపీతోనే ఉంటారు. ఎందుకంటే వారి పుట్టుక అక్కడే మొదలైంది. పార్టీ నిర్మాణం బలంగా ఉంటే.. నేతలు అంటిపెట్టుకొని ఉంటారు. కానీ, బీఆర్ఎస్, వైసీపీ మాత్రం ఇతర పార్టీల నుంచి నాయకులను ఇంపోర్టు చేసుకుంది. అధికారం కోసం వచ్చిన నేతలు.. అధికారం పోతే వెళ్లిపోతారు.

# ఎంపీపీ నిధులతో మోడల్ స్కూల్ అభివృద్ధి పనులు

**– మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్**





గరిడేపల్లి, జూన్ 25(తీన్మార్ న్యూస్): ఎంపీపీ నిధులతో మోడల్ స్కూల్ అభివృద్ధి పనులు నిర్వహించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో పన్నెండు సంవత్సరాల నుంచి పాడు పడిపోయిన బావి మరియు చెట్లను స్థానిక ఎమ్మెల్యే పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంపీపీ సుజాత శ్రీనివాస్ గౌడ్ తమ నిధులతో పాటుబడిన భావిని పూడ్చి చెట్లను తొలగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డిపల్లి గ్రామంలో మోడల్ స్కూల్ ప్రారంభించి 12 సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు పూర్తి స్థాయిలో సిబ్బంది మరియు అభివృద్ధి లేకపోవడం ఎంతో ఇబ్బందికరంగా ఉందని, పిల్లలు ఆటలాడుకునే సమయంలో క్రీడా వస్తువులు ఆ బావిలో పడిపోవడం వలన పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఎంపీపీ కి తెలియజేయడంతో వారి నిధులతో ఈ పనులు చేయడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫామ్ పంపిణీ చేసిన ఎంపీటీసీ ఫోరం ఉపాధ్యక్షులు నిమ్మ వాణి రమేష్



టేక్మాల్, జూన్ 25(తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా, టేక్మాల్ మండల కేంద్రమైన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్(డ్రెస్లు)లు పంపిణీ చేశారు. జిల్లా ఎంపీటీసీ ఫోరం ఉపాధ్యక్షులు నిమ్మ వాణి రమేష్, మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కు ప్రాథమిక పాఠశాల చాలా కీలకమని ఈ దశలోనే పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తే భవిష్యత్తు లో శ్రద్ధగా చదువుకొని విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ చల్ల మల్లీశ్వరి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుభరోసా పథకంపై వీడియో కాన్ఫరెన్స్

**– రైతుబీమా కల్యాణలక్ష్మీ షాదిముబారక్ చెక్కులు పంపిణీ**
**– రహదారి బ్రిడ్జి నిర్మాణానికి భూసేకరణపై రైతులతో చర్చ**
**– దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**





మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 25(తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండల కేంద్రం రైతు వేదికలో వర్షకాలం సీజన్ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతుభరోసా పథకంపై అభిప్రాయాలను తెలుసుకునేందుకు వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ప్రణాళిక సంఘము ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నియోజకవర్గ రైతులు, వ్యవసాయ అధికారులతో కలసి పాల్గొని తమ అభిప్రాయాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తెలియజేశారు. అనంతరం అడ్డాకుల మండలం కు సంబంధించిన పలువురికి రైతు బీమా, కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్ లను అందజేశారు. తదనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో వర్నే – అడ్డాకుల రహదారి బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ పై రైతులతో చర్చించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మండలం ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కొరడా



పెబ్బేరు, జూన్ 25(తీన్మార్ న్యూస్): వాహనాలకు నెంబర్ ప్లేటు లేకుండా రోడ్లపై నడిపితే ఎవరిని ఉపేక్షించబోమని పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం వాహనాలకు నెంబర్‌ప్లేటు లేకుండా రోడ్లపై నడుతున్నా వారిని పట్టుకునేందుకు ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈక్రమంలో నెంబర్ ప్లేటులేని బైక్‌లను పట్టుకున్న పోలీసులు సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. యజమానులను పోలీసులు స్టేషన్‌కు పిలిపించి నెంబర్ ప్లేటు బిగింపజేసి వాహనాలను వారికి అప్పగించారు. అనంతరం ఎస్ఐ మట్లాడుతూ మైనర్లు డ్రైవ్ చేసినా, లైసెన్సు లేకుండా రోడ్లపైకి వాహనాలు వచ్చినా అక్కడికక్కడే పట్టుకుని సీజ్ చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎవరికైనా సరే మూడు నెలల జైలు శిక్ష తప్పదని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.

# ఎమ్మెల్యే మేఘు రెడ్డి కృషి తో పెద్దమందడి రెసిడెన్షియల్ కళాశాల కు 25 కోట్లు మంజూరు

**– కృతజ్ఞతలు తెలిపిన పెద్దమందడి మండల ఎంపీపీ టి.రఘు ప్రసాద్**



వనపర్తి ప్రతినిధి, జూన్ 25(తీన్మార్ న్యూస్): వనపర్తి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ కానుందని, సీఎం సానుకూలంగా ఉన్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గోపాల్పేట మండలం పొలికేపాడు, బుద్ధారం శివారులో 70 ఎకరాల్లో విద్యాసంస్థల ఏర్పాటు జరుగుతుందన్నారు. పెద్దమందడి మండలం బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలకు రూ. 25 కోట్లు, డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి రూ. 25 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. పెద్దమందడి రెసిడెన్సీయల్ పాఠశాల మరియు, కళాశాల మంజూరు చేయించిన ఏమ్మెల్యే తుడి మేఘారెడ్డి కి మండల ఎంపీపీ తుమ్మల రఘు ప్రసాద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ టి.రఘుప్రసాద్ మాట్లాడుతూ, పెద్దమందడి (టీజీఈ డబ్ల్యూఆర్ఎస్ /జేసీ )బాలికల పాఠశాల మరియు కళాశాల వనపర్తి పట్టణంలోని అనూస్ జూనియర్ కాలేజీ, అద్దె భవనాల్లో కొనసాగుతున్నది. ఇట్టి విషయం పై, చొరవ తీసుకొని ఏమ్మెల్యే తుడి మేఘరెడ్డి చొరువతో, రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలకు శాశ్వత భవన నిర్మాణం కొరకై పెద్దమందడి మండలంలో శాశ్వత భవన నిర్మాణం కొరకు ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి 25 కోట్ల రూపాయలను మంజూరు చేయించినందుకు ఎంపీపీ టి. రఘుప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. విషయం తెలిసిన పెద్దమందడి మండల ప్రజలు ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి కి ఎంతో రుణపడి ఉంటారని సంతోషం వ్యక్తం చేస్తూ, శాశ్వత భవన నిర్మాణం కొరకు మరియు పెద్దమందడి మండలాన్ని అభివృద్ధి కొరకై కృషి చేస్తున్న ఎమ్మెల్యే మేగారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న డాక్టర్.చిన్నారెడ్డి



వనపర్తి ప్రతినిధి, జూన్ 25(తీన్మార్ న్యూస్ జూన్): హైదరాబాద్ సచివాలయం నుంచి మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోదండరెడ్డి. వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ గోపి లు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు వేదిక ద్వారా, రైతుల నుంచి రైతు భరోసా అంశంపై అభిప్రాయాలను స్వీకరించారు. వ్యవసాయ చేస్తున్న రైతులకు, పది ఎకరాలకు మించకుండా ప్రతి ఒక్కరికీ రైతు భరోసా ఇవ్వాలని రైతులు సూచించారు. కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములకు, రైతు భరోసా ఇవ్వకూడదని చెప్పారని, గట్టు రాజు కాంగ్రెస్ పార్టీ సోషమీడియా కో ఆర్డినేటర్ ప్రకటనలో తెలిపారు.

# కలిసి పని చేద్దాం కాన్స్టెన్సీని అభివృద్ధి చేసుకుందాం

**– ఎంపీ డాక్టర్ మల్లు రవి ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



వనపర్తి ప్రతినిధి, జూన్ 25(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ సభ్యుడిగా డా.మల్లురవి కేంద్రంలో, రాష్ట్రస్థాయిలో వనపర్తి శాసన సభ్యుడుగా మేఘారెడ్డి ఇద్దరం కలిసి పని చేస్తూ వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని మంగళవారం ఢిల్లీ కేంద్రంగా సంయుక్తంగా ప్రకటనలో పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీగా డాక్టర్ మల్లురవి అఖండ విజయం సాధించి పార్లమెంట్ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి హాజరై ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీ మల్లు రవిను గజమాల వేసి, శాలువాల, పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గాన్ని విద్యాపరంగా, వైద్యం పరంగా, సాగునీటిపరంగా, ప్రతి ఒక్కరంగం పై దృష్టి సారించి పూర్తిస్థాయిలో అభివృద్ధికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# కామారెడ్డిలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి

కామారెడ్డి: క్యాసంపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. క్యాసంపల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై వేగంగా దూసుకొచ్చిన ప్రైవేటు బస్సు అదుపుతప్పి లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ఓ వ్యక్తి మృతిచెందగా, 20 మంది గాయపడ్డారు. ప్రమాదం ధాటికి బస్సు ముందుభాగం నుజ్జునుజ్జు అయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను కామారెడ్డి ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. బస్సు ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్‌కు వెళుతుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. మృతుడిని గుర్తించాల్సి ఉన్నదని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# కూలి పెంచాలి.. భూమి పంచాలి..

**- అప్పుడే పేదల బతుకులు బాగుపడతాయి**
**- సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి : వ్యకాస జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్**




నిజామాబాద్: వ్యవసాయ కూలీలకు కనీస కూలి రూ.600గా నిర్ణయించాలని, ప్రభుత్వం మిగులు భూములను పేదలకు పంచాలని, అప్పుడే పేదలు, వ్యవసాయ కూలీల బతుకులు బాగుపడతాయని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజులపాటు నిజామాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా ఆదివారం నిర్వహించిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణాలను మాఫీ చేయటానికి, రైతు భరోసాను అమలు చేయడానికి మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామన్నారు. అలాగే వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12,000 ఇస్తామన్న హామీనీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద మహిళలందరికీ నెలకు రూ.2500 భృతితో పాటు ఆసరా పింఛన్‌ను రూ.4000 పెంచుతామన్న హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వ్యవసాయ చట్టాలను మార్చి రైతులు, పేదలకు నష్టం కలిగించే చర్యలు చేపట్టిందని,ఫలితంగా గత ఎన్నికల్లో బీజేపీ నిర్దేశించుకున్న లక్ష్యానికన్నా తక్కువ సీట్లను ప్రజలు కట్టబెట్టారన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా పేదల సమస్యలను పట్టించుకోవాలని, అర్హులైన పేదలందరికీ స్థలాలను ఇచ్చి ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.నాగయ్య, వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, అధ్యక్షులు వై.గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.రమేష్‌బాబు, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు శంకర్‌గౌడ్, నూర్జహాన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు ఎం.గంగాధరప్ప, పల్లపు వెంకటేష్, సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిలు, డీవైఎఫ్ఐ కార్యదర్శి సూరి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్, విగ్నేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు,వ్యవసాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

హుస్నాబాద్ రూరల్: హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్ లో ఈనెల24 న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో నిర్వహించే మెగా జాబు మేళాలు నిరుద్యోగ యువతి యువకులు సద్వినియో గం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం మనుచౌదరి ఒక ప్రకటనలో కోరారు. యువజన సర్వీసులశాఖ ద్వారా నిర్వహించే మెగా జాబ్ మేళాలో నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో 60కి పైగా వివిధ కంపెనీలు 5వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయసు వారు అర్హులన్నారు. కనీస విద్యార్హత ఏడవ, పదవ తరగతి, ఇంటర్మీ డియట్, డిప్లమా ఏ కేటగిరిలో నైనా, బిఏ, బీకాం, బీఎస్సీ, బీఫార్మసీ, ఎం ఫార్మసీ, బీఇ, బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంసీఎస్, హోటల్ మేనేజ్మెంట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్స్‌లలో ఉత్తీర్ణులై 35 సంవత్సరాలలోపువారు ఎవరైనా 24వ తేదీ ఉదయం10 గంటలకు హాజరు కావాలన్నారు.

# టాస్క్ భవన నిర్మాణ నాణ్యతలో రాజీపడవద్దు

**-పనులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి: టాస్క్ భవనం ఆధునీకరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లోని టాస్క్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి టాస్క్ భవనం ఆధునీకరణ పనులను తనిఖీ చేశారు. పెద్దపల్లి టాస్క్ భవన ఆధునీకరణ పనులను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్, పనులు వేగవంతంచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ సౌకర్యవంతం గా, ఆకర్షణీయంగా టాస్క్ భవనం ఆధునీకరణ పనులు ఉండాలని, టాస్క్ భవనం ప్రాంగణంలో డయాస్ స్టేజి, విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు గ్రానైట్ తో ఏర్పాటు చేయాలని, వీలైనంత త్వరగా భవన ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రస్తుతం కొనసాగుతున్న టాస్క్ సెంటర్ రూమ్ పనులను, పైప్ లైన్, పిఓపి పనులు, విద్యుత్ పనులను పరిశీలించిన కలెక్టర్ టాస్క్ ఆధునీకరణ పనులలో నాణ్యత అంశంలో ఎక్కడా రాజీపడవద్దని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట ఉ మ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, పి.ఆర్. – ఈ ఈ. గిరీష్ బాబు, పి.ఆర్. – డి. ఈ. శంకరయ్య, ఏపీఎం సంపత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో సరైన బోధనా పద్ధతులు పాటించాలి

**-మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి**



మంథని: అంగన్వాడీ కేంద్రాలలో సరైన బోధనా పద్ధతులు పాటించాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి అన్నారు. మంథని పట్టణంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంథని మహిళా మండలి కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు ఫ్రీ స్కూల్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి, ఎంపీపీ కొండా శంకర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని ఇవ్వాలని, ఆటపాటలతో అర్థమయ్యే విధంగా బోధన చేయాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనలో మేరకు అది ఒక్కరూ విధులపై బాధ్యతగా సమయపాలన పాటిస్తూ ప్రణాళికతో అంగన్వాడి కేంద్రాల నిర్వహణను కొనసాగించాలన్నారు. అనంతరం సిడిపిఓ స్వరూప మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల చేపడుతున్న సంస్కరణల కారణంగా అంగన్వాడి కేంద్రాలకు నూతన శోభ సంతరించుకుంటుందని.ఈ విద్యా సంవత్సరం నుండి నూతనంగా అంగన్వాడి కేంద్రాల్లో 3–6 ఏండ్ల వయసు ఉన్న వారికి పూర్వ ప్రాథమిక విద్యను అందించనున్నారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సిపతి బాణయ్య కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ అనిల్, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెంచు మహిళ ఈశ్వరమ్మ ఘటనలో కొత్త కోణం?



నాగర్ కర్నూల్ జూన్ 25: చెంచు మహిళ ఈశ్వరమ్మ ఘటనలో కొత్త కోణం? వేలుగులోకి వచ్చంది. భూమి అమ్మడం లేదని 20 రోజుల క్రితం ఈశ్వరమ్మ మామ నాగన్నను హత్య చేసిన విషయం ఇవాళ వెలుగు చూసింది . చెంచుల భూముల పై కొంత మంది గ్రామస్థులు కన్నేశారు. ఈ నెల 3న ఈశ్వరమ్మ చిన్నమామ కాట్రాజు నాగన్న (56)కు చెందిన 2.5 ఎకరాల భూమిని బండి వెంకటేష్ ఎకరా రూ. 20 లక్షలు పలుకుతుండగా రూ. 4.5 లక్షల చొప్పున ఇవ్వాలని ఒత్తిడి చేశాడు. అందుకు నాగన్న ఒప్పుకోకపోవడంతో గ్రామ శివారులో అతడిని హత్య చేశారు. శవ పరీక్ష నిర్వహించకుండానే అంత్యక్రియలు చేశారు. భూతగాదా నేపథ్యంలో నాగన్నను హత్య చేసి ఉంటారనే ఆరోపణలు వస్తున్నాయి. చెంచుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారి భూమిని దక్కించుకునేందుకు నాగన్న హత్య చేసేందుకు కూడా వెనకడలేదన్న అనుమానాలు వ్యక్తవుతున్నాయి. చెంచు మహిళ ఈశ్వరమ్మ భూమిని కౌలు తీసుకున్న వ్యక్తులు ఆమెపై పాశవికంగా దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే.నాగర్ కర్నూల్ ? కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామంలో బాధితురాలు చెంచు మహిళ ఈశ్వరమ్మ, భర్త ఈదన్న తమ వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటేశ్ అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చారు. ఆ భూమిలో వెంకటేశ్ ఫిల్టర్ ఇసుక తయారీ కేంద్రం పెట్టుకోగా తన దగ్గరే ఈదన్న, బాధితురాలు ఈశ్వరమ్మ పని చేసేవారు. ఈశ్వరమ్మ పనికి రావడంలేదని ఆమె మర్మంగాలపై కారం చల్లి, డీజిల్ పోసి నిప్పంటించి పాశవికంగా దాడి చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈశ్వరమ్మ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. నిమ్స్ లో ఈశ్వరమ్మను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శిం చారు. ఆమె కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ వైద్యులకు ఆదేశించారు

# ఏకో టూరిజం పేరుతో పర్యావరణాన్ని నాశనం చెయ్యొద్దు...

**అది భావి తరాలకు ముప్పు**
**– ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ హెచ్చరిక**

హైదరాబాద్ జూన్ 25: కొద్దిమంది ఆనందం కోసం ఏకో టూరిజం పేరుతో మిగిలిన అడవులను నాశనం చేయొద్దని , రాష్ట్ర ప్రభుత్వం అడవుల్లో ప్రకృతి పర్యాటకం అభివృద్ధి ఆలోచన తక్షణమే మానుకోవాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. ప్రకృతికి, వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తామని పర్యావరణ మంత్రి కొండా సురేఖ పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య, గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ తదితరులు కౌన్సిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా జరిగిన అడవుల విధ్వంసంతో ప్రకృతి సమతుల్యత కోల్పోయి, జీవవైవిధ్యం దెబ్బతిని అనేక వాతావరణ సమస్యలు ఎదురవుతున్నా పట్టించుకోకుండా మరింత నష్టం చేసేలా ఏకో టూరిజానికి పూనుకోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఏకో టూరిజంతో పర్యావరణ విధ్వంసానికి కారణం కావద్దని వారు హెచ్చరించారు. టూరిజం పేరుతో అడవుల్లోకి ద్వారాలు తెరిస్తే ఆపడం ప్రభుత్వ తరం కాదన్నారు. అనేక ప్రభుత్వ వ్యవస్థలున్నా మైదాన ప్రాంతంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లాంటి వాటి కట్టడి మాటలకే పరిమితం అయ్యిందని , అలాంటిది ఏకో టూరిజం పేరుతో అడవుల్లో జరిగే నష్టాన్ని ఎలా ఆపుతారని వారు సూటిగా ప్రశ్నించారు. ప్రకృతి టూరిజంలో వ్యాపార దృక్పథం మాత్రమే కనిపిస్తుందని, భావితరాలను కాపాడాల్సిన ప్రభుత్వ బాధ్యత కనిపించడం లేదని విమర్శించారు. అడవుల రక్షణ – పర్యావరణ పరిరక్షణ అనేది భావితరాల మనుగడకు సంబంధించిన విషయం అన్న వాస్తవం ప్రభుత్వం మరువరాదని గుర్తు చేశారు. ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకున్నారని. కానీ పర్యావరణ రక్షణ బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకోవడం సరికాదని వారు హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం ఏకో టూరిజం ఆలోచన మాని పర్యావరణ పరిరక్షణకు మరిన్ని పటిష్ట చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# క్రీడాకారులకు నా ప్రోత్సవం ఎల్లవేళలా ఉంటుంది

**ఎమ్మెల్యే మక్కన్ సింగ్**



గోదావరిఖని: ఖేలో ఇండియా క్రీడల్లో భాగంగా ఈనెల 10వ తేది నుండి 14 వ తేదీ వరకు కర్ణాటక బాగల్ కోర్టులో జరిగినటువంటి సౌత్ జోన్ ఖేలో ఇండియా ఉమెన్స్ వూషూ లీగ్ పోటీలలో రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 40వ డివిజన్ గాంధీ నగరుకు చెందిన సిగిరి శ్రావ్యాంజలి సంశౌ (చైనీస్ బాక్సింగ్) జూనియర్ –60కేజీ విభాగంలో తెలంగాణ రాష్ట్రము తరుపున ఆడి తెలంగాణకు మొదటి బంగారు పతకం సాధించగా సోమవారం. 49వ డివిజన్ కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. దృష్టికి తీసుకువెళ్లి, పతకం సాధించిన అమ్మాయిని ఎమ్మెల్యే.కి కలిపించగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. పతకం సాధించిన శ్రావ్యాంజలిని అభినందించడంతో పాటు,వారి తల్లిదండ్రులను , కోచ్ లను కూడా అభినందించగా,
ఈ సందర్భంలో జూలై 27న కోయంబత్తూర్ లో జరిగే నేషనల్ కాంపిటీషన్ కు వెళ్ళి మరొక బంగారు పతకాన్ని మన రాష్ట్రం తరుపున సాధిస్తానని శ్రావ్యాంజలి ధీమాను వ్యక్తపరచగా, ప్రోత్సాహంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఖర్చులకు రూ.20 వేలు.ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, మన ప్రాంత గౌరవాన్ని రాష్ట్ర స్థాయిలో నిలిపిన అమ్మాయి శ్రావ్యాంజలికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, మన ప్రాంతంలోని క్రీడాకారులకు నా ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందని, ఇలాంటి జాతీయ క్రీడల్లో మన ప్రాంత క్రీడాకారులు రాణించడానికి ప్రత్యేక కార్యక్రమాలను త్వరలో తీసుకుంటున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సనా ఫకృద్దిన్, ఎండీ. ముస్తఫా, 40వ డివిజన్ అధ్యక్షుడు ధూళికట్ట సతీష్, సోషల్ మీడియా క్లస్టర్ పీక అరుణ్ కుమార్ లతో తదితరులున్నారు..

# పోచమ్మ గుడి భూమిని కబ్జాదారుల నుండి రక్షించండి

**-అక్రమ కట్టడాలను కూల్చివేసిన ప్రజలు**
**-సంబంధిత అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలి**

మంథని: మంథని మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి రహదారిని ఆనుకొని ఉన్న పోచమ్మ దేవాలయా భూములను భూ కబ్జాదారుల నుండి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. పోచమ్మ గుడి మాన్యానికి సంబంధించిన బొక్కల వాగును ఆనుకుని ఉన్న భూమిని కొంతమంది రాజకీయ అండదండలతో కబ్జా చేసే ప్రయత్నం చేశారు. దీంతో బోయిన్ పేట కు చెందిన తెలుగు గూడెం, గొల్లగూడెం,దుబ్బగూడెం, గంగాపురి గ్రామాలకు చెందిన వివిధ కులాలకు చెందిన ప్రజలు స్పందించి పోచమ్మ దేవాలయానికి సంబంధించిన భూమిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను సోమవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా మంథని మత్స్య సహకార సంఘం మంథని అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్ మాట్లాడుతూ తరతరాలు గా బోయిన్ పేటలోని తెనుగు గూడెం, గొల్లగూడెం, దుబ్బ గూడెం, గంగాపురి మరియు మంథని ప్రజలు ఈ పోచమ్మ దేవాలయంలోని పోచమ్మ తల్లిని ఆరాధ్య దైవంగా భావిస్తూ ఉంటారని, ఎటువంటి శుభకార్యాన్ని అయినా మొట్ట మొదలుగా పోచమ్మ కొలుపుతో మొదలుపెట్టి ప్రతి యేట వనభోజనాలు ఏర్పాటు చేసుకొని అతి పవిత్రంగా చూసుకునే ఇటువంటి స్థలాన్ని కొంతమంది కబ్జా చేయడం చాలా దారుణం అన్నారు. మంథని లో ఇటువంటి ప్రయత్నాలు చెల్లనేరవని బోయినపేట కు సంబంధించిన కుల పెద్దలు వెంటనే ఆ కార్యక్రమం పైన తీవ్ర స్థాయిలో మండి పడి ఈ భూ కబ్జాను ఆపడం జరిగిందన్నారు. ఇకమీదట ఎవరైనా గుడి జోలికి వచ్చిన గుడి స్థలాల జోలికి వచ్చిన సహించేది లేదని అన్నారు.ఎంతటి వారినైనా పోచమ్మ బలి తీసుకుంటుందని ఇకమీదట ఇలాంటివి జరగకుండా ఉండాలంటే ప్రభుత్వం చొరవ తీసుకొని ఆ గుడి మాన్యానికి ప్రహరీ గోడ నిర్మించాలన్నారు. వనభోజనాలకు నిర్వహించుకునేందుకు తగిన సౌకర్యాలను కల్పించాలని, చెట్లను పెంచడం నీటి వసతి ఏర్పాటు చేసి పోచమ్మ గుడి అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక రచించాలని సంబంధిత అధికారులను కోరారు. వెంటనే దేవాలయ పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అన్ని కులాల పెద్దలు పోతరవేని లక్ష్మిరాజం(అర్జున్), సబ్బని సమ్మయ్య,పొలు కనకరాజు,గుండా రాజు,కుంట బద్రి,మబ్బు నాగరాజు,పర్శవెన ఓదెలు, ఆర్కె రాజు,పర్వేవెన మోహన్,బంగారు మధునయ్య,మోసం కొమురయ్య,అంబటి కొమురయ్య,మోసం నర్సయ్య,అంబటి సత్తన్న,అంబటి నర్సింగ్,బత్తుల సత్యనారాయణ,బూర్ల శ్రీనివాస్,నల్లి శంకర్,నల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ , జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, ఆర్డీఓ బి.గంగయ్య లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. గోదావరిఖని విటల్ నగర్ కు చెందిన మహమ్మద్ రెహాజుద్దిన్ తాను ఎంఏ ఇంగ్లీష్, పిజిడిసిఏ పూర్తి చేసానని, తనకు కలెక్టరేట్ లో లేదా ప్రభుత్వ రంగ కార్యాలయంలో ఏదైనా విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ గాని, రికార్డ్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ కాంట్రాక్ట్ పద్ధతిన ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటికి రాస్తూ అవకాశం, అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట్ కు చెందిన దాముక వెంకటమ్మ తన భర్త మరణించినందున తనకు ప్రభుత్వం అందజేసే వితంతువుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో కు రాస్తూ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఎం.సురేష్ తండ్రి పేరు రాజయ్య ఇప్పలపల్లి నివాసుడైన కొమురయ్య కు తనకు ఆర్థిక తగాదాలు ఉన్నాయని, కొమురయ్య సర్వే నెంబర్ 786/బి/3/2 లో గల భూమిపై తాను సుల్తానాబాద్ కోర్టులో దావా వేయడం జరిగిందని, ఇట్టి సర్వే నంబర్లలో ఎలాంటి మార్పులు, చేర్పులు, లావేదేవీలు జరగకుండా నిలువరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక కాబడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు తమకు ఇండ్లను కేటాయించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, వారి దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ వివరాలు తెప్పించుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని లబ్ధిదారుల బృందానికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎకరం 4 లక్షల రూపాయలు

- రాష్ట్రంలోని వ్యవసాయ భూముల కనీస రిజిస్ట్రేషన్ విలువ ఇదే
- ఏజెన్సీలు మినహా మిగతా ప్రాంతాల్లో దాదాపుగా ఇదే విలువ నిర్ధారణ!
- హైవేల పక్కన ఉంటే రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు పెంపు
- వెంచర్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నభూమి విలువ రూ.కోటి వరకు సవరణ

హైదరాబాద్: రాష్ట్రంలోని భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువల సవరణ కసరత్తు కొలిక్కి వస్తోంది. ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ ప్రక్రియలో భాగంగా వ్యవసాయ భూముల కనీస విలువపై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఓ అభిప్రాయానికి వచ్చింది. అధికార వర్గాల సమాచారం ప్రకారం.. రాష్ట్రంలోని ప్రతి ఎకరా వ్యవసాయ భూమి కనీస విలువను రూ.4 లక్షలుగా నిర్ధారించాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. వాస్తవానికి ఈ విలువను రూ.4–5 లక్షలుగా నిర్ణయించాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మౌఖికంగా సూచించింది. అయితే ఏజెన్సీ ఏరియాల్లో ఈ విలువలు సరిపోయే అవకాశం లేనందున భద్రాచలం, ములుగు, ఆసిఫాబాద్ లాంటి ఏజెన్సీ ప్రాంతాలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ భూమి కనీస రిజిస్ట్రేషన్ విలువను రూ.4 లక్షలు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. అదే విధంగా నివాస స్థలాల కనీస విలువ ప్రతి చదరపు గజానికి రూ.1,000, అపార్ట్‌మెంట్ల కంపోజిట్ విలువ (చదరపు అడుగు) రూ.1,500గా ప్రతిపాదించాలని నిర్ణయించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చదరపు గజం కనీస విలువ రూ.500గా ప్రతిపాదించనున్నారు.

ఈ మేరకు జరుగుతున్న కసరత్తు 90 శాతం పూర్తయిందని, సోమవారం సాయంత్రానికి రిజిస్ట్రేషన్ విలువల సవరణ ప్రతిపాదనలను క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు సమరి?పంచనున్నాయని తెలుస్తోంది. షెడ్యూల్ ప్రకారం ఈ ప్రతిపాదనలపై ఈ నెల 25వ తేదీన ఆ శాఖ ఐజీ సమీక్ష నిర్వహించాల్సి ఉంది. అయితే ఆర్సీసీ నిర్మాణాలు, రేకుల షెడ్లకు సంబంధించిన కనీస విలువల నిర్ధారణకు సంబంధించిన మార్గదర్శకాలు ఇంకా వెలువడాల్సి ఉందని, ఒకట్రెండు రోజుల్లో ఈ ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వర్గాలు చెబుతున్నాయి.

**మూడు కేటగిరీల్లో వ్యవసాయ భూముల విలువల సవరణ**

రాష్ట్రంలోని భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువను సవరించే ప్రక్రియలో భాగంగా వ్యవసాయ భూముల విలువలను మూడు కేటగిరీలుగా నిర్ధారించనున్నారు. గ్రామాల్లోని వ్యవసాయ భూములు (ఎక్కువ సర్వే నంబర్లలో ఇదే విలువ ఉంటుంది), రాష్ట్ర, జాతీయ రహదారుల పక్కన ఉండే వ్యవసాయ భూములు, వ్యవసాయేతర అవసరాలకు (వెంచర్లకు) వినియోగించేందుకు సిద్ధంగా ఉన్న భూములు..ఇలా మూడు కేటగిరీల్లో విలువలను నిర్ణయించనున్నారు.

హైవేల పక్కన వ్యవసాయ భూముల విలువను రూ.40–50 లక్షల వరకు సవరించే అవకాశముందని, వ్యవసాయేతర అవసరాలకు సిద్ధంగా ఉన్న (ప్లాట్లుగా చేసేందుకు) భూమి విలువను రూ.కోటి వరకు సవరిస్తారని తెలుస్తోంది. అయితే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల సమీపంలో ఉన్న భూములకు, హైవేల పక్కనే ఉన్న నివాస ప్రాంతాలకు దూరంగా ఉండే భూములకు విలువల్లో తేడా ఉంటుందని రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు చెబుతున్నారు. సబ్ డివిజన్ సర్వే నంబర్లు, మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలు, హెచ్ఎండీఏ, ఇతర నగర అభివృద్ధి సంస్థలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ప్రాతిపదికన వ్యవసాయ భూములు, ఆస్తుల సవరణ ప్రక్రియ సాగుతోందని అంటున్నారు.

**వాణిజ్య ప్రాంతాలు మిస్ కాకుండా ప్రత్యేక దృష్టి**

తాజాగా జరుగుతున్న రిజిస్ట్రేషన్ విలువల సవరణ ప్రక్రియలో భాగంగా వాణిజ్య ప్రాంతాలపై రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. గతంలో సవరణ జరిగినప్పుడు అప్పటివరకు వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టుగా నిర్ధారణ అయిన డోర్ నంబర్ల విలువలను మాత్రమే వాణిజ్య కేటగిరీలో పరిగణనలోకి తీసుకున్నారు. కానీ ఇప్పుడు వాణిజ్య డోర్ నంబర్లను ముందే ప్రత్యేకంగా నమోదు చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. నగర, పట్టణ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉండే వాణిజ్య సముదాయాలన్నింటికీ సంబంధించిన విలువల సవరణ ఆటోమేటిక్‌గా జరిగేలా ఈ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రంలోని ఏ ఒక్క కమర్షియల్ డోర్ నంబర్ తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని క్షేత్రస్థాయి కమిటీలకు వచ్చిన ఆదేశాల మేరకు చాలా పకడ్బందీగా వాణిజ్య ప్రాంతాల్లోని రిజిస్ట్రేషన్ విలువల సవరణ జరుగుతోంది.

**తక్కువ ఉన్న చోట భారీగా..**

సవరణ ప్రక్రియకు రిజిస్ట్రేషన్ల శాఖ కొన్ని నిబంధనలను రూపొందించుకుంది. వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, ఆస్తులు, నివాస స్థలాలకు సంబంధించి బహిరంగ మార్కెట్‌లో ఉన్న విలువను ప్రాతిపదికగా తీసుకుంటోంది. బహిరంగ మార్కెట్ విలువకు, ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రభుత్వ విలువకు భారీగా వ్యత్యాసం ఉన్న చోట (ప్రస్తుతం రిజిస్ట్రేషన్ విలువ తక్కువ ఉన్న ప్రాంతాల్లో) ఈసారి విలువలు భారీగా పెరగనున్నాయి. ఇందుకోసం రియల్ ఎస్టేట్ సంస్థల బ్రోచర్లు, ప్రకటనలను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు రెవెన్యూ, మున్సిపల్ వర్గాల నుంచి సమాచారాన్ని తీసుకుంటున్నారు. ఇలాంటి చోట్ల 40 నుంచి 100 శాతం విలువలు పెరగనున్నట్టు తెలుస్తోంది. ఇదే సమయంలో ఇప్పటికే రిజిస్ట్రేషన్ విలువ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాత్రం ఓ మోస్తరు సవరణలుండే అవకాశముంది. ఈ ప్రాంతాల్లో కనిష్టంగా 10 నుంచి గరిష్టంగా 20 శాతం వరకు మాత్రమే విలువలు సవరించనున్నారు. మొత్తం మీద ఈ విలువల సవరణ ప్రక్రియ ఈ నెల 29వ తేదీతో పూర్తి కానుండగా, అదే రోజు క్షేత్రస్థాయి కమిటీలు ఆ విలువను నిర్ధారించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్నాయి. ఆ తర్వాత ఈ విలువలను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి ప్రజల నుంచి అభిప్రాయాలు, అభ్యంతరాలను స్వీకరిస్తారు. అనంతరం మరోమారు విలువల్లో మార్పులు, చేర్పులు చేసి ఆగస్టు 1వ తేదీ నుంచి కొత్త రిజిస్ట్రేషన్ విలువలను అమల్లోకి తెచ్చేందుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సిద్ధమవుతోంది.

# నలిగిపోతున్న సామాన్యులు

వరంగల్, ఒకరు ప్రజా ఉద్యమాల పేరుతో అడవుల్లో ఉండి పోరాడే అన్నలు.. మరొకరు శాంతి భద్రతల పేరుతో ప్రభుత్వం తరపున విధులు నిర్వహించే పోలీసులు. ఇప్పుడు ఇద్దరు అడవుల్లో ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం పోరాడుతున్నారు. వీరి మధ్య ఆధిపత్య పోరులో అమాయక గిరిజనులు, ప్రజలు బలవుతున్నారు. ఛత్తీస్ గఢ్, తెలంగాణ సరిహద్దులో కొనసాగుతున్న భయానక పరిస్థితి ఇదిఛత్తీస్ గఢ్ దండకారణ్యంలో వరుస ఎన్ కౌంటర్లతో అడవి దద్దరిల్లుతుంది. ఐదు నెలల నుంచి వరుస ఎన్కౌంటర్లు జరుగుతుండడంతో మావోయిస్టు పార్టీ నేతలు ప్రతి ఎన్ కౌంటర్ లో పదుల సంఖ్యలో చనిపోతున్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరివేత లో పోలీసులు పైచేయి సాధిస్తున్నారని చెప్పవచ్చు. ఛత్తీస్ గఢ్ అభయారణ్యాన్ని పోలీసులు చుట్టుముట్టి భారీ క్యాంపులను ఏర్పాటు చేసుకున్నారు. పోలీస్ లు అడవుల్లోకి రాకుండా వారి వ్యూహాలను దెబ్బతీయడమే లక్ష్యంగా మావోయిస్టులు ఆడవుల చుట్టూ, అడవిలో క్లైమర్ మైన్స్, ప్రెజర్ బాంబులు అమరుస్తున్నారు.ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన తెలంగాణ, ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లో భయానక వాతావరణం నెలకొంది. ఈ సంవత్సరం జనవరి నుండి సాగుతున్న కగార్ పేరుతో మావోయిస్టు ఏరివేత ఆపరేషన్ లో సుమారు 150 మంది మావోయిస్టులు చనిపోయారు. ప్రతీకారంతో రగిలిపోతున్న మావోయిస్టులు పోలీసులే లక్ష్యంగా కొంగల, కర్రెగుట్ట అటవీ ప్రాంతాల్లో మావోయిస్టులు క్లైమెర్ మైన్స్, ప్రెజర్ బాంబులు అమరుస్తున్నారు. పోలీసుల లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన బాంబులు పేలి అమాయక ప్రజలు చనిపోతున్నారు. కొంగల, కర్రెగుట్ట ప్రాంత అడవులు ఛత్తీస్ గఢ్ తెలంగాణ సరిహద్దుల్లో విస్తరించి ఉన్నాయి. రెండు రాష్ట్రాలకు చెందిన గిరిజనులు, ప్రజలు వివిధ పనుల కోసం అడవుల నుండి అటు ఇటు వచ్చి వెళుంటారు. కొందరు వంట చెరుకు కోసం మరికొందరు అటవీ ఉత్పత్తుల కోసం అడవిలోకి వెళ్తారు. అయితే పోలీసులు లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన బాంబులు పేలి అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. జూన్ 3వ తేదీన కొంగల అటవీ ప్రాంతంలో వంట చెరుకు కోసం ఇల్లందుల ఏసు అనే వ్యక్తి వెళ్ళాడు. వంటచెరుకు సేకరిస్తున్న క్రమంలో ప్రెజర్ బాంబు పేలి మృతి చెందాడు. దీంతో మావోయిస్టు పార్టీ వెంటనే స్పందించి ఓ లేఖ విడుదల చేసింది. గిరిజనులు, గిరిజనేతరులు కొంగాల, కర్రెగుట్ట అటవీ ప్రాంతాల్లోకి రావద్దని పోలీసుల లక్ష్యంగా బాంబులను అమర్చడం జరిగిందని మావోయిస్టులు లేఖ లో పేర్కొన్నారు. దీంతో ప్రజలు అటవీ ప్రాంతాల్లోకి వెళ్లడానికి జంకుతున్నారు. కానీ వీరి జీవనమే అడవిలో కాబట్టి వెళ్ళాక తప్పడం లేదు. ఏసు మృతి మరువకముందే ఈనెల 13వ తేదీన కర్రెగుట్ట అడవిలోని బెదంగుట్ట సమీపంలో ఉన్న శివాలయం దర్శనానికి వెళ్తున్న సునీతా అనే మహిళ మావోయిస్టులు అమర్చిన బాంబు పేలి తీవ్రంగా గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సునీత కాలును తొలగించాల్సి వచ్చింది. దీంతో అటవీ ప్రాంతం చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజల ఎక్కడ ఏ బాంబు ఉంటుందో అవి పేలి ఎవరి ప్రాణాలు పోతాయో అనే భయంతో బిక్కుబిక్కుమంటున్నారు.వంట చెరుకు కోసం అడవిలోకి వెళ్లిన యేసు మృతిని నిరసిస్తూ వెంకటాపురం మండలానికి చెందిన పలు గ్రామాల ప్రజలు మావోయిస్టులకు వ్యతిరేకంగా జగనాధపురంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అధిపత్యం కోసం అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని నినాదాలు చేశారు. ప్రజల నిరసనతో మావోయిస్టులు కంగుతిన్నారు.అయితే ఏసు మృతి చెందిన వెంటనే మావోయిస్టు పార్టీ అడవుల్లోకి రావద్దు మావోయిస్టులు లేఖ విడుదల చేయడం తెలిసిందే. ములుగు జిల్లా ఎస్పీ పేరుతో మావోయిస్టులకు వ్యతిరేకంగా లేఖ విడుదల చేశారు. అడవుల్లోకి ప్రజలు, పోలీసులు రాకుండా టార్గెట్ చేసి బాంబులు అమర్చారని, మావోయిస్టులు అమాయక ప్రజలను పొట్టన పెట్టుకుంటున్నారని లేఖలో పేర్కొన్నారు.అయితే ఎవరి ఆధిపత్యం కోసం వారు కాల్పులు జరుపుకోవడం.. లేఖలు విడుదల చేసుకోవడం జరుగుతుంది. ఇటు మావోయిస్టు అటు పోలీసుల అధిపతి పోరులు అభం శుభం తెలియని అడవులను నమ్ముకొని జీవిస్తున్న అమాయక ప్రజలు బలవుతున్నారు. పది రోజుల వ్యవధిలోనే రెండు ఘటనలు జరిగాయి. ఒకరు చనిపోగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో కర్రెగుట్ట, కొంగాల అటవీ ప్రాంతాల చుట్టుపక్కల ఉన్న ప్రజలు భయంతో బ్రతకాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఆధిపత్య పోరు ఇక్కడతోనే అగుతుందా లేక కొనసాగుతున్న అనే భయాందోళనలో అటవీ ప్రాంత చుట్టుపక్కల ప్రజలు గిరిజనులు భయంతో బతకాల్సిన పరిస్థితులున్నాయి.

# బొగ్గు చుట్టూ తిరుగుతున్న రాజకీయం

హైదరాబాద్, తెలంగాణ రాజకీయం అంతా ఇప్పుడు బొగ్గు చుట్టూ తిరుగుతోంది. తెలంగాణలోని బొగ్గు గనులు సింగరేణికి కేటాయించకుండా కేంద్రం వేలం వేసింది. ఈ వేలం ప్రక్రియలో తెలంగాణ ప్రభుత్వం కూడా పాల్గొన్నది. అందుకే బీఆర్ఎస్ నేతలు విరుచుకుపడుతున్నారు. సింగరేణి ప్రైవేటీకరణకు కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయని కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. తమ హయాంలో బొగ్గు బ్లాకుల వేలాన్ని తీవ్రంగా వ్యతిరేకించామని సింగరేణిని కూడా వేలంలో పాల్గొనడానికి అంగీకరించలేదని బీఆర్ఎస్ వాదిస్తోంది. అయితే ఈ విషయంపై కాంగ్రెస్ భిన్నంగా స్పందిస్తోంది. వేలంలో పాల్గొనకుండా సింగరేణికి నష్టం చేశారని కోల్ బ్లాకులు బీఆర్ఎస్ నేతల సన్నిహితులుక చెందడానికే ఇలా చేశారంటున్నారు. సింగరేణికి ప్రస్తుతం ఉన్న బొగ్గు గనులు మరో పదేళ్లలో అయిపోతాయని ఆ తర్వాత పరిస్థితేమిటని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. వేలంలో అయినా బొగ్గు గనులు దక్కించుకోవాలని.. తర్వాత కేంద్రంపై పోరాడి .. దొరికిన గనులు కేటాయింప చేసుకోవాలని కాంగ్రెస్ వాదిస్తోంది. బీఆర్ఎస్ వల్లే సింగరేణికి పెను ముప్పు ఏర్పడిందని అంటోంది. సింగరేణి ప్రభుత్వ సంస్థ. తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం, కేంద్రానికి 49 శాతం వాటాలున్నాయి. అంటే వంద శాతం ప్రభుత్వ సంస్థ. బొగ్గు గనులు వీటికి కేటాయించడం అంటే ప్రభుత్వానికి కేటాయించడమే అనుకోవచ్చు. కానీ కేంద్రం.. ప్రైవేటు సంస్థలతో పాటు సింగరేణి కూడా పోటీ పడి బొగ్గు గనులు దక్కించుకోవాల్సిందేనని విధాన నిర్ణయం తీసుకుంది. దేశంలో ఉన్న బొగ్గు గనులన్నింటినీ వేలం వేస్తూ వస్తోంది. దేశంలోని సుమారు 500 బొగ్గు బ్లాకుల్లో ఇప్పటికే 300 బ్లాకుల వేలం పాట పూర్తయింది. ఈ విధానం వల్ల రాష్ట్రాలకు ఆదాయం పెరుగుతుందని కేంద్రం చెబుతోంది. తెలంగాణలో ఉన్న బొగ్గు గనులు గతంలో సింగరేణికే కేటాయించేవారు. కానీ కేంద్రం వేలం నిర్ణయం తీసుకున్న తర్వాత సింగరేణి కూడా వేలంలోనే గనులు దక్కించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాజాగా హైదరాబాద్‌లో శ్రావణపల్లి బ్లాకు వేలం ప్రక్రియ జరిగింది. శ్రావణపల్లి బ్లాకులో 11.99 కోట్ల టన్నుల బొగ్గు నిక్షేపాలున్నట్టు గతంలో సింగరేణి నిర్వహించిన భూగర్భ సర్వేలో తేలింది. సింగరేణి ఏరియాలో ఉన్న ఈ బొగ్గు బ్లాకును వేలం వేయకుండా, నేరుగా సింగరేణికే కేటాయించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం డిమాండ్ చేసినా.. కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కేంద్రం ఇంతకుముందు పలు దఫాలుగా సింగరేణి ఏరియాలోని కల్యాణఖని, శ్రావణపల్లి, కోయగూడెం, సత్తుపల్లి బొగ్గుబ్లాకులకు వేలం నిర్వహించింది. అప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కారు ఆ వేలాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. వేలంలో పాల్గొనలేదు. ఫలితంగా ఆ బొగ్గు గనులు సింగరేణికి దక్కలేదు. వేలంలో ఇతరులకు దక్కాయి. ఇక ముందు కూడా వేలంలో పాల్గొనకపోతే సింగరేణి వట్టిపోతుందన్న ఆందోళనతో శ్రావణపల్లి బ్లాకును దక్కించుకునేందుకు వేలంలో పాల్గొన్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. అప్పటి బీఆర్ఎస్ సర్కార్ కుట్రతోనే వేలంలో పాల్గొనలేదని బీజేపీ, కాంగ్రెస్ ఆరోపిస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేంద్రం బొగ్గు గనుల వేలం వేసింది. 2022 అక్టోబర్‌లో కోయగూడెం బ్లాక్‌ను వేలం వేశారు. 2023లో ఆగస్టులో సత్తుపల్లి బ్లాక్‌ను వేలం వేశారు. కోయగూడెం బ్లాక్‌ను దక్కించుకున్నది అరో కోల్ ప్రైవేట్ లిమిటెడ్. ఇది అరబిందో సంస్థకు చెందినది. సత్తుపల్లి బ్లాక్‌ను శ్రీ అవంతిక కాంట్రాక్టర్స్ ఇండియా లిమిటెడ్ దక్కించుకుంది. ఇది ప్రతిమ గ్రూపు కంపెనీ. ఈ రెండు కంపెనీలు కేసీఆర్ కుటుంబ సన్నిహితులవేనని బీజేపీ, కాంగ్రెస్ ఆరోపిస్తున్నాయి. అవి వేలంలో పాడుకోగా.. సింగరేణిని ఎందుకు వేలంలో పాల్గొనకుండా ఆపారని ప్రశ్నిస్తున్నారు. గోదావరి పరిసరాల్లో ఉన్న బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దని అనధికారికంగా ఆదేశించారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆ వేలంలో సింగరేణి పాల్గొనలేదు. ఆ ఛాన్స్‌ను ప్రైవేట్ కంపెనీలు క్యాష్ చేసుకున్నాయి. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. సింగరేణి కూడా వేలంలో పాల్గొందని కాంగ్రెస్ నేతలంటున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు క్యాప్టివ్ మైన్స్ లేనందు వల్ల నష్టాల్లోకి వెళ్లిపోయింది. సింగేరణిని కూడా అలాగే చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ప్రభుత్వం సింగరేణికి బొగ్గు గనులు కేటాయింప చేసుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే పదేళ్లలో సింగరేణి కనుమరుగు అవుతుంది. కొయ్యగూడెం, సత్తుపల్లిలోని 6 కోల్ బ్లాకులను ను సింగరేణికి కేటాయిస్తే అనువుగా ఉంటుందని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ విషయమై కిషన్ రెడ్డి ప్రధాని మోదీని ఒప్పించాలని కిషన్ రెడ్డిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. అవసరమైతే ప్రధానితో మాట్లాడేందుకు తాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గనుల మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి మాత్రం సింగరేణిని కాపాడుతామని అంటున్నారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌లో సింగరేణి లాభం పొందేలా ఉత్పత్తిని ప్రారంభిస్తామన్నారు. త్వరలో ఒడిశా, తెలంగాణ ప్రభుత్వాలతో మాట్లాడుతామని చెప్పారుసింగరేణి వేలంలో పాల్గొనడం వల్ల.. ప్రైవేటీకరణకు ఒప్పుకున్నట్లేనని రెండు జాతీయ పార్టీలు కలిసి సింగరేణికి నష్టం చేస్తున్నాయని వాదిస్తున్నారు. గతంలో ప్రైవేటు సంస్థలు వేలంలో సింగరేణి పరిధిలోని బొగ్గు బ్లాకులు దక్కించుకున్నా వారు తట్ట బొగ్గు కూడా వెలికి తీయకుండా అడ్డుకున్నామని కేటీఆర్ చెబుతు న్నారు. కానీ గనులను వారు పాడుకున్న తర్వాత అడ్డుకునే అవకాశం ప్రభుత్వా నికి ఉండదు.మూడు బ్లాకులు వేలం పాడుకున్న ఫార్మా కంపెనీ బొగ్గు బయటికి తీసే యంత్రాలు లేక, సాంకేతిక పద్ధతులు రాక బొగ్గు తవ్వలేకపోయారన్న విమర్శలు ఉన్నాయి. బీఆర్ఎస్ వాదన ప్రకారం వేలంలో పాల్గొనకపోతే సింగరేణికి గనులు ఉండవు.. కేంద్రం కేటా యించదు. అప్పుడు సింగరేణికే నష్టం. అందుకే బీఆర్ఎస్ వాదనలో అసలు పస లేదని రెండు జాతీయ పార్టీల నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.

## డిసిఓ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరికాదు



- సింగిల్ విండో డైరెక్టర్లు ఆరోపణ

మల్హర్ రావు: భూపాలపల్లి సహకార సంఘము డిసిఓ శైలజ సహకార చట్టాలకు విరుద్ధంగా వెళుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరికాదని సింగిల్ విండో డైరెక్టర్లు సుంకు రాము, మాచర్ల సురేష్, పోట్ల రాజమ్మలు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని పిఏసిఎస్ కార్యాలయం ముందు విలేకరులతో మాట్లాడారు డిసిఓ ముందస్తుగా ఎంసీ మీటింగ్ కు రావాలని నోటీస్ లు జారీ చేసి తీరా సమయానికి తాత్కాలిక చైర్మన్ ను నియమించడం సరికాదన్నారు. సహకార చట్టంలో ఉన్న ఏ జీవో ప్రకారం చైర్మన్ నియామకం చేశారో చెప్పాలని ప్రశ్నించారు.మీరు ఎంసీ మీటింగ్ హాజరైన సంతకాలు చేయలేదు కాబట్టి మీరు వచ్చిన రానట్లే, మీకు అడిగే హక్కు లేదని డిసిఓ అనడం బాధాకరమన్నారు.తాము ఎంసీ మీటింగ్ ను

## రాగల ఐదురోజులు భారీ వర్షాలే..! హెచ్చరించిన ఐఎండీ



తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర తెలంగాణతో పాటు పలు జిల్లాల్లోకి వానలు కురుస్తాయని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని తెలిపింది.

బుధవారం నుంచి గురువారం వరకు నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో వర్షాలు పడుతాయని పేర్కొంది. ఇక గురువారం నుంచి శుక్రవారం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని వివరించింది.

## నిరవధిక సమ్మెలోకి జూడాలు

సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్లు అత్యవసర సేవలు మినహా అన్ని సేవలను నిలిపి వేసి నిరవధిక స్ట్రైక్ లోకి దిగారు. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించమంటున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అదికార ప్రతినిధి డా. అజయ్ కుమార్ మాట్లాడుతూ తమ సమస్యలు పక్క రాష్ట్రంలో వలె ఇక్కడ కూడా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి రెగ్యులర్ గా స్టై ఫండ్ ఇవ్వాలన్నారు. ప్రతి ప్రభుత్వ దవాఖానలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసి సెక్యూరిటీ కల్పించాలని, ఉస్మానియా హాస్పిటల్ కు నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. మా డిమాండ్లన్ని మా కోసం మాత్రమే కాదని ప్రజల కోసం, భవిష్యత్ తరాల కోసమేనని ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు.

## వరంగల్ వర్షాల కోసం పూజలు

వరంగల్, తెలంగాణలో అక్కడక్కడ చెదురుముదురు వర్షాలు కురిసినా కొన్ని వరంగల్.. సిద్ధిపేట జిల్లాలో వర్షాలు కురవలేదు.వర్షాభావ పరిస్థితులు రైతులకు ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో వర్షాలు కురవాలని వరంగల్ జిల్లాలో వర్షాల కోసం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. హనుమకొండలోని పద్మాక్షి కాలనీలో పోచమ్మతల్లి, కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు, జలాభిషేకాలు చేశారు మహిళలు. విస్తారంగా వర్షాలు కురిసి చెరువులు జలకళ సంతరించుకోవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, పిల్లాపాపలతో సుఖంగా ఉండాలని మహిళలు నీళ్ల బిందెలు ఎత్తుకొని ఆలయాలకు చేరుకుని విగ్రహాలకు జలాభిషేకాలు చేశారు. పసుపు–కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు.పౌర్ణమి రోజున పోచమ్మకు ప్రత్యేక పూజలు చేస్తే వర్షాలు కురుస్తాయని గ్రామస్తులు ప్రగాఢంగా నమ్ముతున్నారు. గతంలోనూ ఇలాంటి పూజ చేయడం వల్ల తమ మొక్కులు ఫలించయంటున్నారు మహిళలు. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు నష్టపోతున్నామని.. ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిద్ధిపేట జిల్లాలోను వర్షాల కోసం కప్పల పెళ్లి నిర్వహించారు.రెండు కప్పలకు పసుపు నీళ్లతో స్నానం చేయించి, మంత్రోచ్ఛారణల మధ్య ఆ రెండు కప్పులకు అందరూ చూస్తుండగా వివాహం జరిపించారు. ఈ ఆచారంలో భాగంగా మహిళా రైతులు కప్పలకు నీళ్లు పోస్తుంటే పిల్లలు కర్రకు కట్టిన కొత్తగా పెళ్లయిన కప్పల జంటను తీసుకొని గ్రామమంతా తిరిగారు.

# బొగ్గు గనుల విషయంలో బహిరంగ చర్చకు సిద్ధం

## ఎంపి రఘునందన్ రావు

హైదరాబాద్: మనుషులను మనుషులుగా చూడని ముఖ్యమంత్రులను వద్దని ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు నిరూపించారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. అందుకే ఉభయ రాష్ట్రాల ప్రజలు వారికి వ్యతిరేకంగా తగిన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. హైదరాబాద్లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పలు అంశాలపై స్పందించారు. ఇందిరా గాంధీ వచ్చి పోటీ చేసిన తర్వాత మెదక్ అభివృద్ధి జరిగిందనడం ఉత్తమాట అని ఎంపీ వెల్లడించారు. అంతకు ముందే మెదక్ అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మెదక్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపిస్తామని రఘుందన్ రావు హామీ ఇచ్చారు. త్వరలో ఆర్ఆర్ఆర్ కూడా రాబోతుందని, పరిశ్రమలు నగరానికి దూరంగా తరలించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఐటీఐఆర్ను గతంలో మన్మోహన్ సింగ్ ప్రతిపాదించారని, ఐటీఐఆర్ కింద ఇచ్చిన ప్రతిపాదనలను కేంద్రం పూర్తి చేసిందని పేర్కొన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టును కేంద్రం ప్రభుత్వం రద్దు చేసిందని, అయితే గతంలో కాంగ్రెస్ ప్రతిపాదనలు ఎంత మేర పూర్తిచేశామో చర్చకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. నీట్ అవకత వకలపై విపక్షాలవి దుష్ప్రచారాలని, కావాలనే ఈ విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నాయని రఘునందన్రావు ధ్వజమెత్తారు. పేపర్ లీక్ అంశం వాస్తవ దూరమైన విషయమని, ప్రతిపక్షాలు కేంద్రంపై బురదజల్లడమే పనిగా పెట్టుకుని అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ అంశం కోర్టులో ఉన్నందున ఎక్కువగా మాట్లాడలేనంటూ వ్యాఖ్యానించారు. పెండింగ్లో ఉన్న మల్లన్నసాగర్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని, గతంలో మెదక్ కలెక్టర్ దృష్టికి సమస్యలు తెచ్చినా పరిష్కరించలేదని ఆరోపించారు. బీజేపీ నేతల పోరాటంతో రైతులకు రూ.13 లక్షల నుంచి రూ.16 లక్షల వరకు పరిహారం వచ్చేలా చేసినట్లు తెలిపారు. కలెక్టర్ గా పనిచేసి ఆ తరవాత ప్రజాప్రతినిధిగా మారిన వెంకట్ రాంరెడ్డి ఒక గెస్ట్ హౌస్ ఏర్పాటు చేసుకుని ధరణి స్లాట్స్ బ్లాక్ చేసి అనేక ఎకరాల భూమిని తన అధీనంలోకి తీసుకున్నారని ఆరోపించారు. ములుగు మండలం క్షీరసాగర్ లో 80 ఎకరాల భూమిని ఈవిధంగానే చేశారని, ఇక్కడి నుంచే భూసేకరణ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను బీజేపీ అమలు చేస్తూ వస్తున్నట్లు తెలిపారు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కలా, అధికారం కోల్పోయి తరువాత మాట్లాడటం పరిపాటిగా మారిపోయిందని ఎంపీ రఘునందన్ తెలిపారు. కొల్ మైనింగ్ సంబంధిచి పార్లమెంట్ లో చేసిన చట్టానికి బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని పేర్కొన్నారు. బొగ్గు గనుల వేలానికి సంబంధించి కేంద్రం వాటా 49 శాతం అని, తెలంగాణ ప్రభుత్వ వాటాయే ఎక్కువని పేర్కొన్నారు. బొగ్గు గనుల వేలంపై కాంగ్రెస్ నేతలతో భహిరంగ చర్చకు సిద్దమని రఘునందన్ రావు వెల్లడించారు.

# రాంగ్ రూట్ లో వస్తే కేసే

హైదరాబాద్, హైదరాబాద్లో కొందరు వాహనదారులు.. భయం, భక్తి లేకుండా వ్యవహరిస్తున్నారు. ట్రాఫిక్ ఫోలిస్ ఉండే సర్కిల్ వద్ద కూడా రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్నారు. అయితే ఇటీవల ఎక్కువగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో రాంగ్ రూట్ డ్రైవింగే ప్రధాన కారణమని గుర్తించిన పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ట్రాఫిక్ రూల్స్ మరింత స్ట్రిక్ట్గా అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు యాక్షన్లోకి దిగారు సైబరాబాద్ పోలీసులు. అంతేకాదు రాంగ్ రూట్లో వాహనాలు నడిపేవారిపై.. 336 సెక్షన్ కింద కేసు ఫైల్ చేయడం షురూ చేశారు. రాంగ్రూట్లో వచ్చి పట్టుబడిన వాహనదారులపై సంబంధిత లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లో ఈఎఫ్ఐ నమోదు చేసి, చార్జ్‌షీట్ ఫైల్ చేస్తున్నారుశుక్రవారం ఒక్కరోజే సైబరాబాద్ కమిషనరేట్ జోన్లో రాంగ్ రూట్లో వాహనాలు.. నడిపిన 93 మందిని గుర్తించి కేసులు బుక్ చేశారు. అందులో 11 మందిపై ఈఎఫ్ఐ నమోదు చేశారు. అత్యధికంగా గచ్చిబౌలి పీఎస్ పరిధిలో 32 మంది రాంగ్రూట్లో ప్రయాణిస్తూ పట్టుపడినట్లు తెలిపారు. వారిలో నలుగురిపై ఈఎఫ్ఐలు నమోదు చేశామన్నారు. ఐఖఉః పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు పట్టుబడగా, ఒకరిపై ఈఎఫ్ఐ ఫైల్ అయింది. రాంగ్రూట్లో వాహనాలు నడపడం వల్ల రాంగ్సైడ్ వచ్చే వాహనదారులకే కాకుండా.. సవ్యమైన మార్గంలో వస్తున్నవారు కూడా ప్రమాదాలకు గురవుతున్నారు. ఫైన్స్ వేసినా కొందరిలో మార్పు రావడం లేదు. అందుకే ఇలా నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారిపై సెక్షన్ 336 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుల్లో మూడేండ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. ఇలా రాంగ్ రూట్స్లో వాహనాలు నడిపేవారిని ట్రాక్ చేసేందుకు.. పలు ప్రాంతాల్లో ఏఎన్పీఆర్ కెమెరాలు ఏర్పాటు చేశారు. సో.. ఇకపై రాంగ్ రూట్లో వెళ్లారంటే.. మీరు జైలుకు వెళ్లాల్సిందే.

# డీఎస్సీకి 2.70 లక్షల దరఖాస్తులు

హైదరాబాద్: తెలంగాణలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి జులై 17 నుంచి కంప్యూటర్ ఆధారిత డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. డీఎస్సీ దరఖాస్తు గడువు జూన్ 20తో ముగియగా.. మొత్తం 2,79,956 దరఖాస్తులు అందాయి. అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 27,027 దరఖాస్తులు రాగా.. తర్వాత నల్గొండ నుంచి 15,610 దరఖాస్తులు అందాయి. నాన్‌లోకల్ కోటా (5 శాతం) కింద అవకాశం ఉండటంతో ఇతర జిల్లాలకు చెందినవారు కూడా.. హైదరాబాద్ జిల్లాలో అధికంగా దరఖాస్తులు వచ్చాయి. ఇక అతి తక్కువగా మేడ్చల్ జిల్లా నుంచి 2,265 దరఖాస్తులు రాగా.. ఆ తర్వాత జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 2,828 దరఖాస్తులు అందాయి. ఈ లెక్కన ఒక్కో పోస్టుకు 25 చొప్పున పోటీపడుతున్నారు.డీఎస్సీ పోస్టులకు సంబంధించి.. డీఎడ్, బీఎడ్ పూర్తిచేసి టెట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్జీటీ), స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ).. రెండు పోస్టులకు దరఖాస్తుకు అర్హులు. బీఈడీ పూర్తిచేసి టెట్ ఉత్తీర్ణత ఉన్నవారు స్కూల్ అసిస్టెంట్‌లోనే రెండు సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ ప్రకారం డీఎస్సీకి పోటీపడే అభ్యర్థుల సంఖ్య 2 లక్షల వరకు ఉండవచ్చని విద్యాశాఖ అంచనా వేస్తోంది. ఇటీవల నిర్వహించిన టెట్ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి డీఎస్సీకి ఉచితంగా అర్హత కల్పించింది. దీంతో 23,919 మంది అభ్యర్థులు దరఖాస్తు ఫీజు చెల్లించకుండానే దరఖాస్తు చేసుకున్నారు.తెలంగాణలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 29న 'మెగా డీఎస్సీ-2024' నోటిఫికేషన్ పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల నుంచి మార్చి 4 నుంచి జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం ఖాళీల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ)- 6,508 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్- 2,629 పోస్టులు, లాంగ్వేజ్ పండిట్- 727 పోస్టులు, పీఈటీ(వ్యాయామ ఉపాధ్యాయులు)-182 పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్(స్కూల్ అసిస్టెంట్)- 220 పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్ (ఎస్జీటీ)- 796 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి జులై 17 నుంచి 31 వరకు రెండువారాలపాటు డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. ఒకే అభ్యర్థి సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్కూల్ అసిస్టెంట్‌లో గణితం, ఫిజిక్స్ వంటి వివిధ సబ్జెక్టులకు పోటీపడనున్న నేపథ్యంలో పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాల్సి ఉంటుంది.

# చనిపోయిన నాలుగేళ్లకు సర్కారీ ఉద్యోగం

హైదరాబాద్, సర్కార్ కొలువు సాధించడమే లక్ష్యంగా ఆరేళ్లు కష్టపడ్డాడు. రెండుసార్లు కొలువుకు ప్రయత్నించాడు. ఫలితం రాకపోవడంతో మనోవేధనకు గురయ్యాడు. అదే సమయంలో అనారోగ్యంతో అక్కా, తల్లి మృతి చెందడంతో మరింత కుంగిపోయాడు. ఇక, సర్కార్ కొలువు రాదని తీవ్ర మనస్తాపంతో ఉరి వేసుకునికి ఆత్మహత్య పాల్పడ్డాడు. ఆ యువకుడు. తీరా ఆ యువకుడు చనిపోయిన నాలుగేళ్లకు ప్రభుత్వం ఉద్యోగం సాధించావంటూ పిలుపు వచ్చింది. ఉద్యోగంలో చేరాలంటూ ఇంటికి ఉత్తరం వచ్చింది. కానీ, ఆ యువకుడు చనిపోయాడని తెలిసిన సమాచారం తెచ్చిన పోస్ట్ మ్యాన్ సైతం కన్నీళ్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరణం తర్వాత పలకరించిన సర్కార్ కొలువు పిలుపు వార్త మంచిర్యాల జిల్లాలో చోటు చేసుకుంది.మంచిర్యాల జిల్లా సింగరేణి ప్రాంతం మందమర్రి ఫస్ట్ జోన్ కి చెందిన సిద్దెంకి మొండయ్య, సరోజ దంపతులకు నవీన్ కుమార్, అనూష, ఆదిత్య, జీవన్ కుమార్ నలుగురు సంతానం. వారిలో ఇద్దరు కుమార్తెలు మానసిక దివ్యాంగులు. జీవన్ కుమార్ (24) 2014లో ఐటీఐ పూర్తి చేశారు. 2018 లో వెలువడిన విద్యుత్ శాఖ లైన్ మెన్ పోస్ట్ కు అప్లై చేశాడు. పరీక్ష కూడా రాసి ఫలితాల కోసం ఎదురు చూశాడు. అదే సమయంలో అనారోగ్యంతో అక్క ఆదిత్య 2018 లో మృతి చెందింది.. ఆ వెంటనే తల్లి సరోజ సైతం అనారోగ్యంతో జనవరి, 2019లో మరణించింది.వరుస విషాదాలు ఓ వైపు ఉద్యోగం దక్కడం లేదని మరో వైపు మనోవేధనకు గురయ్యాడు జీవన్ కుమార్. సింగరేణిలోను ఉద్యోగానికి ప్రయత్నించి విఫలమవడంతో 2020 మార్చి 15న ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు జీవన్ కుమార్. జీవన్ మృతి చెందిన ఏడాదికే అక్క అనూష, తండ్రి మొండయ్య సైతం మృతి చెందడం ఆ ఇంటిని వల్లకాడుల మార్చింది. ఆరుగురు కుటుంబ సభ్యులున్న ఆ ఇంట్లో వరుస మరణాలతో చివరకు పెద్దకొడుకు నవీన్ ఒక్కరే మిగిలాడుఇంత విషాదం నిండిన ఆ ఇంటిని రెండు రోజుల క్రితం ఓ వార్త మరింత కన్నీళ్లు పెట్టించింది. జీవన్ కుమార్ ను వెతుక్కుంటూ వచ్చిన ఫోస్ట్ మ్యాన్ మీకు ప్రభుత్వం ఉద్యోగం వచ్చిందని నవీన్ కుమార్ కు లెటర్ అందించాడు. మా తమ్ముడు చనిపోయి నాలుగేళ్లైందంటూ కన్నీరు మున్నీరయ్యాడు నవీన్. శుభవార్త మోసుకొచ్చానని భావించిన ఫోస్ట్ మ్యాన్ సైతం ప్రభుత్వ ఉద్యోగ కాల్ లెటర్ అందుకోవాల్సిన వ్యక్తి నాలుగేళ్ల క్రితమే చనిపోయాడని తెలిసి కన్నీళ్లు పెట్టుకున్నాడు. చనిపోయిన నాలుగేళ్ల తర్వాత ఉద్యోగ చివరి పరీక్షకు హాజరు కావాలని కాల్ లెటర్ రావడం మరింత బాధించిందని జీవన్ కుమార్ అన్న నవీన్ కుమార్ తెలిపాడు. ఈ ఘటన మందమర్రిలో శుక్రవారం చోటుచేసుకుంది.ఎన్పీడీసీఎల్ లో జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీ కోసం 2018లో అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించింది అప్పటి సర్కార్. మిగులు పోస్టుల భర్తీ విషయంలో కొందరు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో భర్తీ ప్రక్రియ నిలిచి పోయింది. ఈ పోస్ట్ తప్పక సాధిస్తానని ఆశలు పెంచుకున్న జీవన్ కుమార్.. రెండేళ్లైన సమాచారం రాకపోవడం ఇంట్లో వరుస మరణాలతో గుండె బరువెక్కి మనోవేధనతో ఆత్మహత్య చేసుకున్నాడు. తీరా మెరిట్ లిస్ట్ ప్రకారం కొత్త ప్రభుత్వం నియామకాలకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో మందమర్రికి చెందిన జీవన్ కుమార్ కు విద్యుత్తు స్తంభం ఎక్కే పరీక్షకు ఈ నెల 24న హాజరుకావాలని కాలెటర్ రావడం.. అప్పటికే అతను చనిపోయి నాలుగేళ్లు అయిందని తెలియడంతో.. ఏం చేయాలో తెలియక కాల్ లెటర్ తిరిగి తీసుకెళ్లక తప్పలేదు పోస్ట్ మ్యాన్ కు.సర్కార్ నిర్లక్ష్యమే ఇందుకు కారణమని, నాలుగేళ్ల క్రితమే జీవన్ కుమార్‌కు కొలువు వచ్చి ఉంటే, ఆ ఇల్లు సుఖ సంతోషాలతో ఉండేదేమో అని, ఇప్పుడు అయిన వారందరని కోల్పోయి వల్లకాడుల మారేది కాదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# దొంగను కొట్టి చంపిన స్థానికులు

హైదరాబాద్, సికింద్రాబాద్‌లో అర్ధరాత్రి సెల్ ఫోన్ స్నాచింగ్ ముఠా హల్‌చల్ చేసింది. వీరని పోలీసులు పట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ క్రమంలోనే వారిపైకి కాల్పులు జరిపినట్టు సమాచారం. అయితే పోలీసులు వెర్షన్ వేరేగా ఉంది. సికింద్రాబాద్‌లో సెల్ ఫోన్ స్నాచింగ్ చేస్తున్న ముఠా తిరుగుతోంది. ఎప్పటి నుంచో ఫిర్యాదులు అందుకుంటున్న పోలీసులు నిన్న రాత్రి సడెన్ విజిట్ చేశారు. అప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న ఆ ముఠా పారిపోయేందుకు యత్నించింది. పారిపోతున్నా దొంగల ముఠాను పట్టుకునేందుకు పోలీసులు వెంబడించారు. ఈ క్రమంలోనే కాల్పులు జరిపినట్టు తెలుస్తోంది. సెల్ ఫోన్ స్నాచింగ్ ముఠాపై ఒక రౌండ్ కాల్పులు చేశారని అంటున్నారు. చివరకు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి పారిపోయే క్రమంలోజరిగిన పెనుగులాటలో మిస్‌ఫైర్ అయిందని పోలీసులు చెబుతున్నారు.

అసిఫ్ నగర్ పీఎస్ పరిధిలోని ఓ ఇంట్లో దొంగతనానికి ఓ వ్యక్తి చొరబడ్డాడు. ఈ క్రమంలోనే శబ్దాలు వచ్చాయి. వెంటనే నిద్రలేచిన ఆ ఇంట్లోని వ్యక్తులు దొంగను పట్టుకున్నారు. దొరికిన వ్యక్తిని పోలీసులకు ఫోన్ చేసి అప్పగించే లోపు రెండు దెబ్బలు వేశారు. ఇంతలో పోలీసులు రానే వచ్చారు. తీవ్ర గాయాలతో ఉన్న అతన్ని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇలా తరలిస్తుండగానే ఆ వ్యక్తి చనిపోయాడు. అసలు ఆ వ్యక్తి ఎవరు అనేది మాత్రం పోలీసులకు తెలియడం లేదు. దీనిపై విచారణ చేస్తున్నారు.

ఉద్యోగాలు ఇస్తామని మోసం

జిహెచ్ఎంసిలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం ఓవ్యక్తి కొందరిని మోసం చేశాడు. సర్కిల్ 19 యూసఫ్ గూడ పరిధిలోని బోరబండ సైట్ 2 లో ఎస్ఎఫ్ఏగా పనిచేస్తున్న శ్రీనివాస్ ఈ పని చేశాడు. తన కింద పనిచేసే కొంతమంది మహిళలను బెదిరించి ఉద్యోగం మాన్పించాలనే యత్నించాడు. ఆ ఉద్యోగాల్లో వేరే వాళ్లను నియమించాలని చూశాడు. దీని కోసం లక్షల్లో వసూలు చేశాడు. నిత్యం వివాదాల్లో ఉండే శ్రీనివాస్‌పై ఇటీవల బోరబండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. శానిటేషన్ సిబ్బంది రాకపోయినప్పటికీ సంతకాలు ఫోర్జరీ చేసి డబ్బులు తీసుకునేవాడు. ఇన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ అతనిపై చర్యలు తీసుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు.

# నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తీరు మార్చుకోకపోతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు

**ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లే వారిని మోసం చేసే ఏజెంట్ల పై జిల్లా పోలీస్ ప్రత్యేక నజర్**

**ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారు నేరుగా పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు**

**ఈ సంవత్సరం జిల్లాలో నకిలి గల్ఫ్ ఏజంట్ల పై 34 కేసులలో 58 మందిపై కేసులు నమోదు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల: జిలాల్లో నకిలి గల్ఫ్ ఏజెంట్ల మోసలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో గతంలో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరిగిందని,నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తీరు మార్చుకోకపోతా ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని,గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారు నేరుగా పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం అని జిల్లా ఎస్పీ తెలిపారు.
ఈ మేరకు శనివారం రోజున ఒక ప్రకటన జారీ చేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.
జిల్లా నుంచి ఉపాది నిమిత్తం గల్ఫ్ వెళ్ళేవారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని, ఇమ్మిగ్రేషన్, చట్టబద్ధత ఉన్నవారు నుంచి వీసాలు పొందాలన్నారు.
ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారు తమ వైఖరి మార్చుకోకపోతే కఠిన చర్యలు చేపడతాం అని , జిల్లాలో గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన బాధితుల ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా నుండి ఉపాధి కోసం వెళ్ళే వారి వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని, నకిలీ వీసాలు ఇచ్చి ,పాస్ పోర్ట్ లు దగ్గర ఉంచుకొని ఇవ్వకుండా మోసాలకు పాల్పడుతున్న నకిలీ ఏజెంట్ల పై జిలాల్లో గత సంవత్సరం 34 కేసులలో 38 మందిని అరెస్ట్ చేసి 9 మందిని జైలుకి తరలించడం జరిగిందని, ఈ సంవత్సరం 34 కేసులలో 58 మందిని అరెస్ట్ చేసి ఇద్దరిని జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఉపాధి కోసం గల్ఫ్ వెల్లేవారు నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని, గల్ఫ్ దేశాలకు వెళ్ళు వారు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించి, వారి ద్వారానే వీసాలు పొందవలసిందిగా సూచించారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకొనుటకు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ 8712656411 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించవచ్చని సూచించారు.

# మొలచింతల పల్లి ఆదివాసీ బాధిత మహిళను పరామర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**- బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది**

**రూ. 2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన మంత్రి వారి పిల్లల చదువుల బాధ్యతను ప్రభుత్వమే చూసుకుంటుందని భరోసానిచ్చిన మంత్రి**

**- ఇలాంటి దాడులకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదు**

**- నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాం**

నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొలచింతలపల్లి తాండకు చెందిన ఆదివాసీ బాధిత మహిళను ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. ఇటువంటి ఘటన బాధాకరమన్నారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. బాధిత మహిళ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... చెంచు మహిళపై జరిగిన దాష్టీకాన్ని హేయమైన ఆటవిక చర్యగా అభివర్ణించారు. నలుగురు వ్యక్తులు బాధిత మహిళలపై పాశవికంగా దాడి చేసి అమానవీయంగా ప్రవర్తించారని పేర్కొన్నారు. నిందితులకు కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పాశవిక ఘటన జరిగిన వెంటనే స్పందించామని.. జిల్లా ఎస్పీతో పాటు ఇతర పోలీసు అధికారులకు ఫోన్ చేసి... నిందితులను అరెస్ట్ చేసి ... కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారు. నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని ఊపేక్షించేది లేదని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, రూ. 2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. వారి ముగ్గురు ఆడపిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యను అందిస్తామని

# అసలైన లబ్దిదారులు గుర్తించే పనిలో సర్కార్

వరంగల్, పేరుకే పథకాలను పేదల కోసం అంటారు తప్పా.. దాని వెనక లబ్ధిదారులు వేరే ఉంటారు. అలాంటి వాటికి చెక్ పెట్టాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలను అమలు చేయడానికి నిధులు సమకూరుస్తోంది. కేబినెట్ కూడా దానిపై ఓ నిర్ణయం తీసుకుంది. అయితే, నిజమైన లబ్ధిదారులకే రైతుల భరోసా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. అంతేకాదు.. గత ప్రభుత్వం శ్రీమంతులకు, ఫామ్ హౌజ్ ఓనర్లకు, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వారికి కూడా రైతుబంధు ఇచ్చిందని ఆరోపించింది. ఆయన బీఆర్ఎస్‌పై రాజకీయ విమర్శలు చేశారనుకోవడానికి లేదు. నిజంగానే ప్రజాధనం పెద్ద ఎత్తున లూటీ అయిందని లెక్కలు చెబుతున్నాయి. క్రాప్ లోన్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు బ్యాంకుల దగ్గర రుణాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ మహానగరంలో కూడా పెద్ద ఎత్తున వ్యవసాయం చేస్తున్నట్టు చూపిస్తున్నారు. 2023?24 ఏడాదిలో హైదరాబాద్ లో బ్యాంకర్లు రూ. 1550 కోట్ల పంట రుణాలు ఇచ్చారు. ఇవి బ్యాంకులు చెబుతున్న లెక్కలే. గతే ఏడాడి మేడ్చల్ జిల్లాలో కేవలం 18,199 ఎకరాల భూమిలోనే పంటలు సాగవుతాయి. దానికి రూ. 242 కోట్ల పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకులు టార్గెట్ గా పెట్టుకున్నాయి. కానీ.. ఏకంగా రూ. 2386.48 కోట్ల రుణాలు మంజూరు అయ్యాయి. అవి కూడా క్రాప్ లోన్సే. అంటే సుమారు 1000 శాతం ఎక్కువగా లోన్లు ఇచ్చారు. అంత మొత్తంలో మేడ్చల్ జిల్లాలో పంటలు పండుతున్నాయా? అనేది చూడాలి. మరో విచిత్రం ఏంటీ అంటే.. క్రాప్ లోన్స్ ముంజూరులో మేడ్చల్ జిల్లా టాప్ ప్లేస్. అంటే.. గ్రామీణ జిల్లాల కంటే ఇక్కడే ఎక్కువగా పంటలు పండుతున్నాయన్నది బ్యాంకర్ల లెక్క.మేడ్చల్ తర్వాతి స్థానంలో రంగారెడ్డి జిల్లా ఉంది. హైదరాబాద్ మహానగరంలో వ్యవసాయ రుణాలు మంజురు చేయడం ఏంటి అని గత ప్రభుత్వ పెద్దలు అడిగింది లేదు. దీని వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద రైతులకు అందాల్సిన రుణాలు అందడం లేదు. నిజమైన రైతులకు న్యాయం జరగడం లేదు. రైతు బంధు కూడా ఇలాగే అమలు చేశారనే వాదనలు కూడా ఉన్నాయి.సీఎం రేవంత్ రెడ్డి నిజమైన రైతులకే రైతు భరోసా అందిస్తామని ప్రకటించారు. నిజంగానే సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టు రియల్ ఎస్టేట్ వ్యాపారలను, భూ స్వాములను తప్పిస్తే పేదలకు మరింత ఎక్కువ సాయం చేయొచ్చు. అదే సమయంలో ప్రభుత్వానికి కూడా భారం తగ్గుతోంది. రైతు భరోసా విషయంలోనే కాదు.. రుణ మాఫీ కూడా ఇలాగే చేయాల్సి ఉంది. ఇప్పటికే ప్రభుత్వం కూడా రుణమాఫీ విషయంలో కీలక ప్రకటన చేసింది. ట్యాక్సులు కడుతున్న వారు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు రుణమాఫీ ఉండదని ప్రకటించారు. వారితో పాటు వ్యవసాయమే చేయకుండా రుణాలు తీసుకుంటున్న వారిని కూడా గుర్తించి తప్పించాలి. అప్పుడే రైతాంగానికి మరింత మేలు జరుగుతోంది.రైతు భరోసా విషయంలో ప్రభుత్వం ఎలాంటి విధి విధానాలు అమలు చేస్తుందో చూడాలి. 5 ఎకరాలు కంటే ఎక్కువగా ఉన్నవారిని పక్కకు తప్పించే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది. అదే జరిగితే ఓ విధంగా మంచిదనే చెప్పాలి. ఇది జరగాలంటే కొన్ని వర్గాల నుంచి ఒత్తిళ్లు రావచ్చు. అయితే, ఆ ఒత్తిళ్లకు తలొగ్గడానికి అక్కడ ఉన్నది కేసీఆర్ కాదని.. రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి. నిజంగా రేవంత్ రెడ్డి నిజమైన రైతులను గుర్తించి పథకం అమలు చేస్తే ప్రభుత్వానికి కొంత భారం తగ్గినట్టే.

# కమలం...యాక్షన్ ప్లాన్ ఏంటీ?

హైదరాబాద్, తెలంగాణలో అధికారంలోకి రావాలని టార్గెట్ పెట్టుకున్న కమలనాథుల సంగతేంటి? వ్యూహం ఉందా? మాటలకే పరిమితం అవుతారా? తెలంగాణలో రాజకీయ పరిణామాలు స్పీడుగా మారుతున్నాయి. కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ స్పీడ్ ను పెంచి దూకుడు మీద ఉంది. బీఆర్ఎస్, బీజేపీ సహా ఇతర పార్టీల నేతలను పార్టీ వైపుకు తిప్పుకోవడంలో హస్తం నేతలు సక్సెస్ అవుతున్నారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రేపో మాపో మరికొంత మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సైతం కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్ధమవుతున్నారనే టాక్ బలంగా వినిపిస్తోంది. దీంతో కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ లో బీజేపీ ముఖ చిత్రం ఏ విధంగా ఉ ండబోతుందనేది హాట్ టాపిక్ గా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మిషన్ 90 లక్ష్యంతో ప్రచారాన్ని ఊదరగొట్టిన బీజేపీ.. 90 అసెంబ్లీ స్థానాలు సాధిస్తామని చెప్పి బొక్క బోర్లా పడింది. పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ గ్యారంటీ తో డబుల్ డిజిట్ స్థానాలకు లెక్కలేసుకున్న బీజేపీ.. కొంత లాభపడినప్పటికి, సింగిల్ డిజిట్ కే పరిమితం కావలసి వచ్చింది. కానీ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా 88 అసెంబ్లీ స్థానాలు గెలుస్తామనే ధీమాతో మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. 2028 ఎన్నికలే టార్గెట్ గా ప్రణాళికలను అందుకోవాలంటే.. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ నిలబడాలని.. అందుకు గాను బీఆర్ఎస్ స్థానాన్ని భర్తీ చేసే ప్లాన్ లో బీజేపీ నేతలు తలమునకలు అవుతున్నారు. బీఆర్ఎస్ నేతలను బీజేపీలోకి తెచ్చుకొని.. కారు పార్టీని ఖాళీ చేయాలనే కమలం నేతల వ్యూహాలు మాత్రం బెడిసికొడుతున్నాయి. బీఆర్ఎస్ ను వీడుతున్న నేతలంతా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు యత్నించడం.. ప్రజల్లో ప్రజాపాలన పట్ల మంచి అభిప్రాయం ఉండటమే అందుకు కారణంగా చెబుతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో బీఆర్ఎస్ స్థానానికి బీజేపీ రావాలంటే.. ఆపరేషన్ కమలం స్పీడప్ చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సూచిస్తున్నారు. రాష్ట్రంలో కారు పార్టీని ఖాళీ చేసి, బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా నిలబడుతుందా..? లేదా అనేదే అటుంచితే? ఆపరేషన్ లోటస్ లోకి వచ్చే నేతలు ఎవరున్నారు..? ఎవరొస్తారు..? అనే చర్చ బీజేపీలో జోరుగా సాగుతోంది. గ్రౌండ్ లేవల్లో పార్టీ బలంగా లేకుండా రాష్ట్రంలో ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎలా ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో సైతం అపరేషన్ లోటస్ పూర్తిగా విఫలం అయ్యిందనే విమర్శలు సైతం సొంత నేతల నుంచే రావడం నాయకులను విస్మయానికి గురి చేస్తున్నాయి. ఆపరేషన్ లోటస్ కు పడిన నేతలు కూడా ఎక్కువకాలం పార్టీలో ఇమడలేక తిరిగి సొంత గూటికి వెళ్లడం కమలం నేతల్లో కలవరం పుట్టిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా కేంద్ర కేబినెట్ లో అవకాశం రాని ప్రస్తుత ఎంపీలు సైతం అసంతృప్తితో ఉన్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. దాంతో ఎవరు ఎప్పుడు బీజేపీ నుంచి జంప్ అవుతారో తెలియని సస్పెన్స్ పార్టీ వర్గాల్లో నెలకొంది. మోడీ హవా తగ్గిందనడానికి మొన్నటి ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు రాకపోవడమే అనేది క్లియర్ కట్ గా నేతలను ఆలోచనలో పడేస్తోందని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే బీజేపీ రాష్ట్రంలో ప్రత్యామ్నాయం మాట పక్కన పెడితే.. ఉన్న క్యాడర్ ని కూడా కోల్పోయి.. జీరోకు పడిపోయే అవకాశం ఉ ందని టాక్ వినిపిస్తోంది. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా నిలవాలని.. ఉవ్విల్లూరుతున్న బీజేపీ నేతలకు.. ప్రస్తుత పరిస్థితులు మాత్రం ఫిఫ్టీ ఫిఫ్టీగా ఉన్నాయి. స్థానాల విషయంలో లక్ష్యం నెరవేరకపోయినా.. బీఆర్ఎస్ స్థానం లోకి మాత్రం వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి. బీఆర్ఎస్ ఖాళీ అయితే.. రాష్ట్రంలో కాంగ్రెస్ తరువాత స్థానంలో బీజేపీ ఉంటుంది. ప్రజలు తప్పకుండా బీజేపీ వైపు చూస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనను చూసిన ప్రజలు.. బీజేపీని కూడా పట్టం కడతారని అంచనా వేసుకుంటున్నారు. ఆ నమ్మకంతోనే ఎన్నికలు ఎప్పుడొచ్చినా 88 స్థానాలు గెలుస్తామనే ధీమాతో బీజేపీ నేతలు ఉన్నారని చర్చ జరుగుతోంది. ఇక మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్, విచారణ సంస్థలే ప్రధాన అస్త్రాలుగా తెలంగాణలో ఆకార్ష్ కమలం స్పీడ్ పెంచాలనే ప్లాన్ లో ఉందనే టాక్ వినిపిస్తోంది. మొత్తంగా రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా నిలబడుతాం.. ఎన్నికలు ఎప్పుడొచ్చినా 88 స్థానాలతో అధికారాన్ని చేపడతామని కలలు కంటున్న బీజేపీ ఆశలు.. నెరవేరుతాయా లేదా అనేది చూడాలి.

# మైలార్ దేవ్ పల్లి లో రెచ్చిపోయిన గంజాయి గ్యాంగ్

రంగారెడ్డి: మైలార్ దేవ్ పల్లిలో గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. ఓ హెయిర్ సెలూన్ పై దాడి. సెలూన్ లో ఉన్న ఫర్నీచర్ ధ్వంసం చేసారు. యజమాని పై విచక్షణారహితంగా పిడుగుద్దుల వర్షం కురిపించారు. ముగ్గురు గంజాయి గ్యాంగ్ గాళ్లు సెలూన్ కు వచ్చి హెయిర్ కట్టింగ్ చేయించుకున్నారు. డబ్బులు అడిన పాపానికి యజమాని పై దాడిచేసారు. మా దగ్గర డబ్బులు అడుగుతావా అంటూ రెచ్చిపోయి హంగామా చేసారు గంజాయి మత్తులో నానా హంగామా చేసారు. అడ్డు వచ్చిన స్థానికుల పై దాడి కి దిగా,రు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చే లోపు అక్కడి నుండి పరారైయారు. గంజాయి గ్యాంగ్ తో ఏగలేక పోతున్నామంటున్న స్థానికులు, గంజాయి మత్తులో కాలనీ వాసులపై దాడి చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# బోనాలకు భారీ బందోబస్తు

సికింద్రాబాద్: సికింద్రాబాద్ లోని ప్రతిష్టాత్మక ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరను పురస్కరించుకొని దేవాలయ ఆవరణలో నార్త్ జోన్ డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపైన సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా డీసీపీ మాట్లాడుతూ జాతర విజయవంతం కోసం, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వంలోని అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లపై నిమగ్నమై ఉన్నారని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇంకా ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే చెప్పాలని కోరినట్లు పేర్కొన్నారు. జూలై 21న జాతర, 22న రంగం భవిష్యవాణి, అంబారీ ఊరేగింపు ఉంటుందని దానికి తగ్గట్టుగా సీసీ కెమెరాలను, భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు..

# మహిళలపై వీధి కుక్కల దాడి...

హైదరాబాద్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. ఒంటరిగా తిరిగి పిల్లలు, మహిళలపై సామూహికంగా దాడి చేస్తున్నాయి. తాజాగా మణికొండలోని చిత్రపురి కాలనీలో ఓ మహిళపై 15 కుక్కలు ఒక్కసారిగా దాడికి తెగబడ్డాయి. సుమారు అరగంటపాటు ఆ మహిళ వాటితో పోరాటం చేసింది. దీనికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాలనీలోని ఓ అపార్టుమెంటులో నివాసముండే మహిళా స్కూటీపై అక్కడికి వచ్చింది. వాహనం పార్కు చేసి వస్తుండగా అక్కడే ఉన్న 15 కుక్కలు ఆమె వెంటపడ్డాయి. ఆమే భయంతో పరిగెత్తడంతో తరిమాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఆ మహిళ ధైర్యం చేసి కుక్కలు తనపై దాడి చేయకుండా వాటిని అదరగొట్టే ప్రయత్నం చేసింది. కాలి చెప్పులు తీసి కొట్టే ప్రయత్నం చేయడంతో కొంత దూరం వెళ్లిన కుక్కలు తర్వాత మళ్లీ ఆమె వెంటపడ్డాయి. అయినా సదురు మహిళ కుక్కలు తనను కరవకుండా అదరగొడుతూనే ముందుకు సాగింది. ఒక సందర్భంలో ఆమె కిందపడిపోయింది. దీంతో కుక్కలు ఒక్కసారిగా దాడికి యత్నించాయి. అయితే బాధితురాలు తన చేతిలో ఉన్న చెప్పుతో వాటిని హడలగొట్టింది. సుమారు అరగంటపాటు సదరు మహిళ కుక్కలతో పోరాటం చేసింది. ఈ క్రమంలో అపార్టుమెంటువాసులు అటుగా రావడంతో వారు దాడికి యత్నిస్తున్న కుక్కలను హడలగొట్టారు. దీంతో అప్పటి వరకు ఆమె వెంటపడిన కుక్కలు అక్కడి నుంచి పారిపోయాయి. ఈ దృశ్యాలన్నీ అపార్టుమెంటు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియపై నెటిజన్లు స్పందిస్తున్నారు. వీధికుక్కలు చెచ్చిపోతున్నా.. జీహెచ్ఎంసీ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో ఒంటరిగా మహిళలు, చిన్న పిల్లలు బయట తిరగలేకపోతున్నారని ఆరోపిస్తున్నారు. వీధికుకకల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రాంతంలో చాలా మంది పిల్లలపై కుక్కలు దాడి చేశాయని కొంతమంది పేర్కొంటున్నారు. జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని పలువురు పేర్కొంటున్నారు. వీధి కుక్కలపై ప్రేమతో స్థానికులు వాటికి రోజు ఆహారం వేస్తున్నారని, దీంతో వీధి కుక్కలు అక్కడ పెరిగి పెద్దవై.. మనుషులపై దాడి చేస్తున్నాయని బాధిత మహిళ భర్త సీసీ ఫుటేజీ దృశ్యాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. వీధికుక్కలపై ప్రేమ ఉంటే.. వాటిని దూరంగా తీసుకెళ్లి ఆహారం పెట్టాలని సూచించారు. స్థానికంగా ఆహారంపెట్టడం మనుషులకు ప్రమాదకరంగా మారుతోం దని తెలిపారు. ఎవరూ వీధి కుక్కలకు అక్కడే ఆహారం పెట్టకూడాదని వేడుకున్నాడు.

# బోల్తా పడిన ప్రవేట్ బస్సు

హైదరాబాద్, నగర ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు బస్సు చక్రాల కింద నలిగిపోయి దుర్మరణం చెందారు. బస్సులో ప్రయాణిస్తున్న పలువురుకి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా మార్నింగ్ స్టార్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ముంబాయి వెళుతోంది. ఈ క్రమంలో నార్సింగి ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టడంతో బోల్తా పడింది. పోలీసులు నార్సింగ్ ఓఆర్ఆర్ వద్దకు చేరుకుని పరిశీలించారు. ట్రావెల్స్ రోడ్డుకు అడ్డంగా ఉండటంతో 2 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయినట్లు సమచారం. మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలిస్తున్నారు. పోలీసులు గాయపడిన ప్రయాణికులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలిస్తున్నారు. క్రేన్ సహాయంతో సిబ్బంది బస్సును తొలగిస్తున్నారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ మీద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడిన ఘటనలో షాకింగ్ విషయాలు వెలుగు చూస్తున్నాయి. డ్రైవర్ మద్యం సేవించి ట్రావెల్స్ నడిపాడని తెలుస్తోంది. యాక్సిడెంట్ జరిగిన తరువాత డ్రైవర్ కు డ్రంకన్ డ్రైవ్ టెస్టులు చేయగా రీడింగ్ చాలు పాయింట్ల వరకు చూపించినట్లు అక్కడున్న వారు చెబుతున్నారు. డ్రైవర్ మద్యం మత్తులో వేగంగా బస్సు నడపడంతో డివైడర్ ను ఢీకొట్టి, వాహనం బోల్తా పడినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది.

# కాంగ్రెస్, బీజేపీ మధ్య బొగ్గు గనుల పంచాయితీ

హైదరాబాద్: సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా వేలం వేలం వేసిన అంశంపై రాజకీయం ముదురుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. సింగేరేణికి ఉన్న గనులు త్వరలో అ?యపోతాయని ఆ తర్వాత గనులు లేకపోతే సంస్థ మనుగడ ఉండదని రాజకీయ పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. అయితే కేంద్రం మాత్రం సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు గనుల్ని కూడా వేలం వేస్తోంది. ఈ వేలం ప్రక్రియను హైదరాబాద్ లో నిర్వహించారు. బొగ్గు రంగంలో పారదర్శకత, పోటీతత్వం, స్థిరత్వాన్ని పెంపొందించడానికి సిద్ధంగా ఉన్నట్లు కేంద్రం తెలిపింది. ఈ కార్యక్రమానికి హాజరైన భట్టి విక్రమార్క సింగరేణి బొగ్గు గనుల అంశాన్ని ప్రస్తావించారు. బొగ్గు గనుల వేలం కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణికి కొత్త గనులు కేటాయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. గత ప్రభుత్వ పాలనలో కొయ్యగూడెం, సత్తుపల్లిలోని 6 కోల్ బ్లాకులను సింగరేణికి కేటాయిస్తే అనువుగా ఉంటుందని అన్నారు. ఈ విషయమై కిషన్ రెడ్డి ప్రధాని మోదీని ఒప్పించాలని భట్టి కోరారు. అవసరమైతే ప్రధానితో మాట్లాడేందుకు తాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇక బొగ్గు గనుల వేలంలో సింగరేణికి రిజర్వేషన్ కల్పించాలని భట్టి కోరారు. ఈ అంశంపై కిషన్ రెడ్డికి భట్టి వినతి పత్రం కూడా సమర్పించారు. బొగ్గు గనుల వేలంతో రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా లబ్ధి చేకూరుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌లో సింగరేణి లాభం పొందేలా ఉత్పత్తిని ప్రారంభిస్తామన్నారు. త్వరలో ఒడిశా, తెలంగాణ ప్రభుత్వాలతో మాట్లాడుతామని చెప్పారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కోరిన అంశాలపై చర్చిస్తామన్నారు. సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. సింగరేణిని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకొని వేలం చేపట్టినట్లు తెలిపారు. ఆదాయం కోసమే బొగ్గు గనులను వేలం వేయడం లేదని వివరణ ఇచ్చారు. సింగరేణి ఏరియా పరిధిలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకు ను వేలం వేస్తున్నారు. శ్రావణపల్లి బ్లాకులో 11.99 కోట్ల టన్నుల బొగ్గు నిక్షేపాలున్నట్టు గతంలో సింగరేణి నిర్వహించిన భూగర్భ సర్వేలో తేలింది. సింగరేణి ఏరియాలో ఉన్న ఈ బొగ్గు బ్లాకును వేలం వేయకుండా, నేరుగా సింగరేణికే కేటాయించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం డిమాండ్ చేసినా.. కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కేంద్రం ఇంతకుముందు పలు దఫాలుగా సింగరేణి ఏరియాలోని కల్యాణఖని, శ్రావణపల్లి, కోయగూడెం, సత్తుపల్లి బొగ్గుబ్లాకులకు వేలం నిర్వహించింది. మొత్తం దక్షిణ భారతదేశానికే సింగరేణి బొగ్గు సరఫరా అవుతున్నది. థర్మల్ ప్లాంట్లతో కరెంటు ఉ త్పత్తి అవుతున్నది. కల్యాణ ఖని, సత్తుపల్లి, కొయ్యలగూడెం, శ్రావణ్‌పల్లి బ్లాకుల్లో బొగ్గు వెలికితీత సర్వేకు సింగరేణి రూ.70 కోట్లు ఖర్చు చేసింది. బొగ్గు రవాణా కోసం రూ.750 కోట్లతో సత్తుపల్లి–కొయ్యలగూడెం రైల్వే లైన్ వేయించింది. మొత్తం 45 మైన్‌ల ద్వారా ఏటా 80 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్నది. ఇకపై అదనంగా మరో 11 మిలియన్ టన్నుల ఉత్పత్తి పెంచేలా ప్రణాళికలు ఉన్నాయి. థర్మల్ ప్లాంట్‌నూ సింగరేణి రన్ చేస్తున్నది. ప్రైవేటు సంస్థలకు వేలం రూపంలో కట్టబెట్టే బదులు సింగరేణికే ఇవ్వండితెలంగాణకు సింగరేణి జీవనాడి. రాష్ట్రం ఏర్పడే నాటికి విద్యుత్ డిమాండ్ 5,661 మెగావాట్లు మాత్రమే. ఏడేండ్ల తర్వాత (2021 మార్చి) అది 13,688 మెగావాట్లకు పెరిగింది. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం థర్మల్ ప్లాంట్లకు బొగ్గు సప్లై తప్పనిసరి. సింగరేణిలోని బొగ్గు నిక్షేపాలను, వెలికితీతను దృష్టిలో పెట్టుకునే రాష్ట్ర ప్రభుత్వం అనేక పాలసీలు తీసుకున్నది. మైనింగ్ లైసెన్సులూ ఇచ్చింది. ఇది కేంద్రానికి సైతం తెలుసు. కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బ్లాకుల్ని వేలం వేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి‘ సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే ప్రతిపాదన లేదు. హైదరాబాద్‌లో కూర్చున్న కొందరు (బీఆర్ఎస్ నేతలను ఉద్దేశిస్తూ..) అసత్య ప్రచారం చేస్తున్నారు. కార్మికులు వారి మాటలు నమ్మొద్దు. సింగరేణిలో తెలంగాణ వాటా 51% ఉన్నది. కేంద్రానికి ఉన్నది 49 శాతమే.

సింగరేణిని కేంద్రం కంట్రోల్ చేయడం సాధ్యం కాదు. ఇంతకాలం అబద్ధాలు చెప్పిన ఆ పార్టీ నేతలు ఇప్పుడు నేను ఇస్తున్న క్లారిటీతో ఈ రాత్రికి నిద్రపోరు. తెలంగాణను మరింత అభివృద్ధి చేయాలని కేంద్రం కోరుకుంటున్నది.”సింగరేణిలో తెలంగాణ వాటా 51%. కేంద్రానికి 49%. నిర్ణయాధికారమంతా రాష్ట్రానిదే. మేనేజింగ్ డైరెక్టర్‌ను నియమించేది తెలంగాణే.

సింగరేణిపై కేంద్రానికి ఎలాంటి అధికారమూ లేదు. ప్రైవేటీకరించాలంటే తెలంగాణ అంగీకారం తప్పనిసరి. ప్రైవేటైజ్ చేయాలనే ఉద్దేశం కేంద్రానికి లేదు. ఆ అంశమే ఉత్పన్నం కాదు. వేలం ద్వారానే గనులను వేలం వేయాలని, నామినేటెడ్ పద్ధతిలో వద్దని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. ఇప్పటిదాకా తొమ్మిది రౌండ్లలో 300 గనులను వేలం వేశాం. దీని ద్వారా ఒడిశా ప్రభుత్వానికి రూ.36 వేల కోట్లు రెవెన్యూ సమకూరుతున్నది. బొగ్గు గనుల్ని, బ్లాకుల్ని వేలం వేస్తే రాష్ట్రాలకే ఆదాయం పెరుగుతుంది. (జూన్ 19, 2024-06-20న ఢిల్లీలోని బొగ్గు మంత్రిత్వశాఖ కార్యాలయంలో మంత్రి కిషన్‌రెడ్డి.)అప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కారు ఆ వేలాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. వేలంలో పాల్గొనలేదు. పాల్గొనకుండా అడ్డుకోవడం ద్వారా సింగరేణి సంస్థకు అపార నష్టం కలిగించిందని అప్పటి ప్రభుత్వంపై బీజేపీ విమర్శలు చేస్తోంది. మొత్తంగా సింగరేణి బొగ్గు గనుల రాజకీయం.. తెలంగాణలో ముందు ముందు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# గిరిజనుల త్రాగునీటి కష్టాలు

**- వర్షాకాలం వచ్చినా కూడా తప్పని త్రాగునీటి కష్టాలు**

**- త్రాగునీరు కోసం కిలోమీటర్ల మేర ప్రయాణం**

**-త్రాగు నీటి కష్టాలు తొలగించాలని గిరిజనుల డిమాండ్**

వికారాబాద్: యాలాల మండలం తొప్పర్లగడ్డ తండాలో త్రాగునిటి కష్టాలు. వర్షాకాలం వచ్చినా కూడా గిరిజనులకు నీటి కష్టాలు తప్పడం లేదు. కిలోమీటర్ల మేర తాగునీటి కోసం అవస్థలు పడాల్సి వస్తుంది. గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ ఉన్నా కూడా తాగునీరు అందని పరిస్థితి. త్రాగునీరు అందించాలని గిరిజనవాసులు వాపోతున్నారు. ఈ త్రాగునీటి కష్టాలు వికారాబాద్ జిల్లా మండల పరిధిలోని సంగయ్యగుట్ట తాండ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన తొప్పర్ల గడ్డ తాండ నెలకొంది. సీఎం సొంత జిల్లా పరిధిలోని యాలాల మండలం తొప్పర్ల గడ్డ తండాలో తాగునీటి కోసం గిరిజనులు పడుతున్నారు. గుప్పెడు నీటి కోసం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కిలోమీటర్ల మేర ప్రయాణం చేసి త్రాగునీరు తీసుకుని వస్తున్నారు. గత ప్రభుత్వ0 అందించిన మిషన్ భగీరథ పథకం ద్వారా వచ్చే నీరు నల్లాలకే పరిమితం అయ్యాయి కానీ నీరు మాత్రం ఉపయోగంలోకి రాలేదు. సంగయ్యగుట్ట గ్రామపంచాయతీ పరిధిలోని తొపెర్లగడ్డ తండాలో సుమారు 50 గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరికి రోజు త్రాగునీటి ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు. గతంలో వ్యవసాయ పొలం ఉన్నటువంటి బోరు నుండి నీటిని సరఫరా చేసేవారు. ఇప్పుడు ఆ బోర్డు నుండి నీటి సరఫరా ఆగిపోవడంతో తండావాసులు తీవ్రంగా తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి వెంటనే తమకు తాగునీటి కష్టాలు తీర్చాలని గిరిజన తండావాసులు మీడియా ముందు వాపోయారు.

# గులాబీ ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటీ...

హైదరాబాద్, భారత రాష్ట్ర సమితిలో అంతర్గతంగా అలజడి రేగుతోంది. ఊహించని విధంగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో బీఆర్ఎస్ పడిపోయింది. ఆయన ఇంటి మందు ధర్నా చేసేందుకు బాల్క సుమన్ నేతృత్వంలో కొంత మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించారు. కానీ ఈ సమావేశం జరుగుతున్న సమయంలోనే.. ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ... కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిని కలిశారు. దీంతో.. పార్టీ నుంచి వలసలు చాలా పెద్ద స్థాయిలో ఉ ంటాయన్న అభిప్రాయం కలుగుతోంది. పార్టీ ముఖ్య నేతలంతా ఇతర పార్టీల్లోకి క్యూ కడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక సీట్లలో డిపాజిట్లు కూడా కోల్పోవడంతో చాలా మంది నేతలు రాజకీయ భవిష్యత్ పై ఆందోళన చెందుతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్, బీజేపీల నుంచి వారిపై ఒత్తిడి వస్తోంది. ప్రస్తుతం 35 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో ఉన్నారు. వీరిలో కనీసం ఇరవై మందిని పార్టీలో చేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. మిగతా వారిపై బీజేపీ వల విసురుతోంది. పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిపై ఈడీ దాడులు రాజకీయమేనని అనుకుంటున్నారు. ఎమ్మెల్యేలను బుజ్జగించేందుకు బీఆర్ఎస్ హైకమాండ్ ప్రయత్నాలు చేస్తోంది. కొద్ది రోజుల కిందట నలుగురు ఎమ్మెల్యేలను కేసీఆర్ ఫామ్ హౌస్‌కు పిలిపించుకుని మాట్లాడారు. కానీ వారెవరూ పార్టీలో ఉండే అవకాశాలు కనిపించడం లేదు. పార్టీ మారుతారని భావిస్తున్న మరికొంత మంది ఎమ్మెల్యేలతోనూ కేసీఆర్ మాట్లాడుతున్నారు. అయితే చాలా మంది స్పందించడం లేదు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి సహా చాలా మంది ఇప్పటికే కాంగ్రెస్ లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నారని అంటున్నారు. పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అసెంబ్లీ సమావేశం కాబోతోంది. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవ్వాలని అనుకుంటున్నారు. అంతకు ముందే ఆయనకు ప్రతిపక్ష నేత హోదా పోయేలా చేయాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ప్రయత్నిస్తోందని చెబుతున్నారు. . బీజేపీ కూడా ఎమ్మెల్యేలను ఆకర్షించి ప్రధాన ప్రతిపక్షంగా తామే వ్యవహరించాలని బీజేపీ అనుకుంటోందని అంటున్నారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమకలాకర్ ఇప్పటికే చర్చలు పూర్తి చేసినట్లుగా చెబుతున్నారు. ఎమ్మెల్యేలు కాకుండా ఇతర పార్టీ ముఖ్య నేతలు కూడా వలస బాటలో ఉండటం బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టేదే. ఈ సంక్షోభాన్ని కేసీఆర్ ఆపగలుగుతారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల వరకూ బలంగా ఉ న్న బీఆర్ఎస్..ఆ ఎన్నికల్లో ఓడిపోవడంతో పరిస్థితి ఒక్క సారిగా తిరగబడింది. ఇతర రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేయడానికి ప్రణాళికలు వేసుకుంటే.. ఒక్క ఓటమితో సొంత రాష్ట్రంల ?పార్టీ నేతల్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్న ఆందోళన బీఆర్ఎస్ నేతల్లో వ్యక్తమవుతోంది.

పోచారం అసంతృప్తికి కారణం అదేనా

మాజీ స్పీకర్, బీఆర్ఎస్ నేత పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పోచారంతో పాటు ఆయన కుమారుడు భాస్కర్ రెడ్డికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ లో కీలకంగా వ్యవహరించిన నేత కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీ శ్రేణులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. అసలు పోచారం పార్టీని వీడేందుకు గల కారణాలపై పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చలు జరుగుతున్నాయి. అయితే కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర అసంతృప్తితో ఉన్న పోచారం పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. బీఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత జరిపిన సమిక్షా సమావేశాలలో ఆయన మాట్లాడుతూ పార్టీలో సంస్థాగత మార్పులు తీసుకొని రావాలని, పార్టీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని సలహా ఇచ్చారు. పార్టీ అధిష్టానం ఆయన మాటలను పెడచెవిన పెట్టడమే ఈ అసంతృప్తికి కారణంగా తెలుస్తోంది. ఇలానే వ్యవహరిస్తే పార్టీ మనుగడే ప్రశ్నార్ధకంగా మారుతుందనే భావనలో పోచారం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అసంతృప్తితోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని పోచారం సన్నిహితవర్గాలు అనుకుంటున్నాయి. అయితే ఇప్పటికే పోచారం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చర్చలు ముగిశాయని, దానికి ఆయన కూడా సుముఖత వ్యక్తం చేయడంతోనే ఈ భేటీ జరిగిందని పార్టీ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి.

# పాన్ షాపులు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

హైదరాబాద్: సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాన్ షాపు .ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు. హోటళ్లలో పోలీసులు ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. నిషేధిత గాంజా, గుట్కా అమ్మకాలపై కఠిన చర్యల నేపథ్యంలో సైదాబాద్ సి ఐ రాఘవేందర్ ఆధ్వర్యంలో పోలీసులు ఈ తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ. ప్రభుత్వం నిషేధించిన గుట్కా, గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రీల్స్ కోసం... పిచ్చిపనులు...

## తాట తీస్తామంటున్న పోలీసులు

హైదరాబాద్, సోషల్ మీడియా విస్తృతమైనప్పటి నుంచి టీనేజర్స్, యూత్ తో విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఏది చేయాలో.. ఏది చేయద్దో.. స్పృహ ఉండడం లేదు. ఒకడు కరెంటు తీగలు ముట్టుకుంటానంటాడు.. మరొకడు విషపు పాములను ముద్దు పెట్టుకుంటా అంటాడు. ఇంకొకడు బిల్డింగ్ పై నుంచి దూకుతానని అంటాడు. ఇలా ప్రతీ ఒక్కరు ఏదో ఒక పని చేస్తున్నారు. కేవలం 30 సెకండ్ల రీల్స్ కోసం ప్రణాన్ని విలువైన యవ్వనాన్ని పనంగా పెడుతున్నారు.మొన్నటికి మొన్న పుణెలో రీల్ చేసేందుకు అతిపెద్ద భవనం పై నుంచి ఒక లేడీ స్టంట్ చేసింది. దేవుడి దయ వల్ల ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. కానీ ఒక వేళ పైన పట్టుకునే వ్యక్తి చేయి జారి ఉంటే మాత్రం ఇప్పటికి పాడె లేచేది. మరి వీటితో ఏం లాభం అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం లైకుల కోసమే ఇదంతా. దీనితో ఎవరికీ ఏమీ ప్రయోజనం ఉండదు. టీచర్లు, పెద్దలు కొన్ని చదువుకునే వీడియోలు పెడితే బాగుంటుందని సూచిస్తున్నారు. సోషల్ మీడియాను ఇలా వాడుకుంటే పేదలకు సైతం చదువు అందుతుందని చెప్తున్నారు. కానీ యూత్ మాత్రం ఇలాంటి అర్థం పర్థం లేదని పనులు చేస్తూ టైం వేస్ట్ చేస్తుంది.తాజాగా, హైదరాబాద్ నగరం నడిబొడ్డున యూసుఫ్ గూడ ప్రధాన రహదారి వద్ద నడుస్తున్న బస్సు ఎదుటకు బ్లాక్ టీషర్ట్, బ్లాక్ ప్యాంట్ ధరించి ఒక యువకుడు ఒక్కసారిగా వచ్చాడు. పాపం డ్రైవర్ ఏం జరుగుతుందో తెలియక కంగారు పడ్డాడు. కానీ బస్సు ఆ సమయంలో బ్రేకులు వేయలేకపోయాడు. వెంటనే ఆ యువకుడు బస్సు కింద మధ్యలో పడుకున్నాడు. బస్సు డ్రైవర్ యువకుడికి ఏమీ కావద్దని ఎటు వైపునకు మలుపు తీసుకోకుండా నేరుగా పోనిచ్చాడు. దీంతో సదరు యువకుడికి ఎలాంటి గాయాలు కాలేదు. తాపీగా లేచి వెళ్లిపోయాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో ఇది వైరల్ కాగా.. యువకుడిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని నెటిజన్లు కోరుతున్నారు. ఒకరికి కఠిన శిక్ష వేస్తే ఇలాంటి వారు మారుతారని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. కేవలం లైకుల కోసం చేస్తున్న ఇలాంటి పిచ్చి పనులు విస్మయానికి గురి చేస్తుండగా.. యువతకు కౌన్సెలింగ్ ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

# విలవిలలాడుతున్న మక్కా



మక్కా పవిత్ర మక్కా మాడిపోతుంది. మండే ఎండలకు విలవిలలాడుతోంది. గాలిలో తేమ తగ్గిపోయి, వేడిగాలులు తీవ్రంగా విస్తుండడంతో జనం నరకం చూస్తున్నారు. మక్కా గ్రాండ్ మసీదు వద్ద 51.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కావడంతో హజ్ యాత్రికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వేడిగాలులు, తీవ్రమైన ఉక్కపోత వల్ల ఇప్పటివరకు 650 మంది హజ్ యాత్రికులు మృత్యువాత పడ్డారు. హజ్ యాత్ర చరిత్రలో ఇటువంటి విషాదం గతంలో ఎన్నడూ చోటు చేసుకోలేదు. యాత్రికుల మృతి విషయాన్ని సౌదీ దౌత్య వ్యక్తులు ధ్రువీకరించారు. మరణించిన యాత్రికుల్లో 323 మంది ఈజిప్షియన్లు ఉన్నారని తెలుస్తోంది. వేడి గాలులు, ఉక్కపోత వల్ల చనిపోయిన వారి మృతదేహాలను(550 మంది) మక్కాలోని ఆల్ ముయిసెమ్ ఆసుపత్రిలో భద్రపరిచారు.. ఇక జోర్డాన్ ప్రాంతంలో కూడా 60 మంది వరకు చనిపోయారు. గతంలో వేడి గాలుల వల్ల ఈ ప్రాంతంలో 41 మంది చనిపోయారు.. ఇక వివిధ దేశాల లెక్కల ప్రకారం మొత్తంగా హజ్ యాత్రలో వేడిగాలు వల్ల చనిపోయిన వారు 577 మంది అని తెలుస్తోంది.మక్కా ప్రాంతంలో ఇస్లాం ఐదు స్తంభాలలో ఒకటిగా హజ్ నిలుస్తోంది. ముస్లింలు తమ జీవితకాలంలో ఒక్కసారైనా హజ్ ను దర్శించుకోవాలని భావిస్తారు. దీనికోసం ఎంత కష్టమైనా పడతారు. వాస్తవానికి ఈసారి హజ్ యాత్ర ప్రారంభ సమయంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయని.. గతంతో పోల్చితే ఈసారి 0.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు పెరగడం.. వేడి గాలులు తీవ్రంగా ఉండడంతో అది యాత్రికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తోందని సౌదీ అరేబియా అధికారులు అంటున్నారు. మక్కా గ్రాండ్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్ దాటడంతో యాత్రికులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఎండ నుంచి, వేడి గాలుల నుంచి తమను తాము కాపాడుకునేందుకు ఈజిప్షియన్లు ఇతర ప్రాంతాలకు పరుగులు తీశారు. దీంతో వారు తప్పిపోయారు. ఈ విషయాన్ని ఈజిప్ట్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సౌదీ అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. అయితే వారందరినీ కూడా వడ దెబ్బ మృతుల కింద సౌదీ అధికారులు ఆ నమోదు చేసినట్టు తెలుస్తోంది. ఇక యాత్రికుల్లో 2000 మంది వడదెబ్బకు గురి కావడంతో.. వారందరికీ స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. గత ఏడాది హజ్ యాత్ర సమయంలో వివిధ దేశాలకు చెందిన 240 మంది యాత్రికులు వడదెబ్బకు గురై మరణించారు..ఈసారి వడ తీవ్రంగా ఉండడంతో మక్కా సమీపంలోని మీనా ప్రాంతంలో పాత్రికేయులు, స్వచ్ఛంద సంస్థలకు చెందిన సేవకులు యాత్రికులకు శీతల పానీయాలు, ఐస్ క్రీమ్ పంపిణీ చేస్తున్నారు. చల్లని నీళ్లను అందిస్తుండడంతో.. ఒంటిపై పోసుకొని చల్లబరుచుకుంటున్నారు. ఎండ వేడిమి నుంచి యాత్రికులు తమను తాము రక్షించుకునేందుకు గొడుగులు, హైడ్రేట్ డ్రింకులు వాడాలని సూచిస్తున్నారు.

అయితే ఆచారంలో భాగంగా మంటూ అరాఫత్ ప్రార్ధన సమయంలో యాత్రికులు బహిరంగంగా ఉండాల్సి ఉంటుంది.. అలాంటి సమయంలో పైన వేడి, తీవ్రమైన ఉక్కపోత వల్ల యాత్రికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ సంవత్సరం సుమారు 1.8 మిలియన్ల మంది హజ్ యాత్రలో పాల్గొన్నారు. ఇందులో విదేశాల నుంచి 1.6 మిలియన్ల మంది వచ్చారు.. వీరందరికీ సౌదీ అరేబియా ప్రభుత్వం అపారమైన భద్రత కల్పించింది. అయితే ఈసారి ఎండలు పెరగడంతో యాత్రికులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. వడదెబ్బ మృతుల్లో ఎక్కువ శాతం మధుమేహం, రక్తపోటు సంబంధిత వ్యాధులు ఉన్న వారేనని సౌదీ అరేబియా ఆస్పత్రి వర్గాలు అంటున్నాయి.

# గ్రేటర్ లో గులాబీల ఎటూ...



హైదరాబాద్, గ్రేటర్ హైదరాబాద్ పాలక మండలిలో బీఆర్ఎస్ కార్పొరేటర్ల పరిస్థితి ప్రస్తుతం ఏంటన్నది ఆసక్తి రేపుతోంది. ఆ పార్టీ కార్పొరేటర్లు ఇప్పుడు తాము అధికార పక్షమా.. ప్రతిపక్షమా అని తేల్చుకోలేని పరిస్థితి నెలకొంది. గ్రేటర్‌లో రెండోసారి పాగా వేసిన బీఆర్ఎస్‌కు కొత్త చిక్కులు తప్పేలా లేవు. సాంకేతికంగా బీఆర్ఎస్ పార్టీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నా.. మారిన రాజకీయ పరిస్థితులతో ఆ పార్టీ కార్పొరేటర్లు ఎలా వ్యవహరిస్తారన్నది చర్చనీయంశంగా మారింది.2019లో రెండోసారి అధికారం చేపట్టిన గులాబీ పార్టీ.. తిరిగి హైదరాబాద్ మేయర్ పీఠాన్ని తన ఖాతాలో వేసుకుంది. మొదటిసారి భారీ మెజార్టీతో మేయర్ పదవిని తమ ఖాతాలో వేసుకున్నా.. రెండోసారి మాత్రం గ్రేటర్‌లో దాదాపు సగం స్థానాలను కోల్పోయింది. అయినా మెజార్టీ స్థానాలు గెలుచుకొని గ్రేటర్ పీఠంపై గులాబీ జెండా ఎగురవేసింది. మేయర్‌గా సీనియర్ పొలిటీషియన్ కేకే కూతురు గద్వాల విజయలక్ష్మికి పార్టీ అవకాశం కల్పించింది. ఇక డిప్యూటీ మేయర్‌గా మోతే శ్రీలతా రెడ్డిని ఎంపిక చేసింది గులాబీ పార్టీ. అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. అంతా సవ్యంగానే జరిగినా ఆ తర్వాత పరిస్థితులు మారిపోయాయి. ఫలితాల తర్వాత ప్రభావం గ్రేటర్‌పై భారీగానే పడింది.అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత.. బీఆర్ఎస్‌కు చెందిన మేయర్, డిప్యూటీ మేయర్ కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. వీరితోపాటు మరికొంత మంది కార్పొరేటర్లు కూడా హస్తం గూటికి చేరుకున్నారు. ఎన్నికలకు దాదాపు రెండేళ్ల సమయం ఉండడంతో రాబోయే రోజుల్లో మరికొంతమంది కార్పొరేటర్లు కూడా అధికార పార్టీలో చేరే అవకాశం కనిపిస్తోంది. అటు హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి ఒక ఎమ్మెల్యే స్థానం కూడా దక్కకపోవడంతో.. ఎమ్మెల్యేలను టార్గెట్‌గా చేసి తమ పార్టీలో కలుపుకునేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. దీంతో ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు అధికార పార్టీ టచ్‌లోకి వెళ్తే గ్రేటర్ సర్వసభ్య సమావేశాల్లో బీఆర్ఎస్ పాత్ర నామమాత్రంగానే మారిపోయే ఛాన్స్ కనిపిస్తోంది.అయితే ప్రస్తుతం బీఆర్ఎస్‌కు మెజార్టీ సభ్యుల బలం ఉన్నప్పటికి.. పార్టీ మారిన మేయర్, డిప్యూటీ మేయర్‌లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం కూడా లేదు. నాలుగేళ్ల వరకు అవిశ్వాసం పెట్టే ఛాన్స్ లేకపోవడంతో మరో ఏడాది బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రస్తుత మేయర్, డిప్యూటీ మేయర్‌పైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

సాంకేతికంగా బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్‌లో అధికార పీఠంపై ఉన్నా దాని ప్రభావం అంతంత మాత్రమే ఉండనుంది. ఇక గ్రేటర్‌లో చక్రం తిప్పే ఎంఐఎం పార్టీ అధికార పార్టీతో సమన్వయంగా ముందుకు వెళుతుంది. ఈ కారణంగా బీఆర్ఎస్ ఒంటరిగానే తమ గళాన్ని వినిపించాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రస్తుతం గులాబీ పార్టీ కార్పొరేటర్లకు గ్రేటర్ పాలకమండలిలో తాము అధికారమా ప్రతిపక్షమా అని తేల్చుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. మరికొద్ది రోజుల్లో జరిగే గ్రేటర్ హైదరాబాద్ పాలకమండలి సర్వసభ్య సమావేశంపై గులాబీ పార్టీ పెద్దలు ఎలాంటి సూచనలు చేస్తారన్న దానిపై ఆ పార్టీ కార్పొరేటర్లు ఎదురుచూస్తున్నారు.

# మారని కెనడా వైఖరి

న్యూఢిల్లీ, ప్రశాతంగా ఉన్న భారత్‌లో చిచ్చు పెట్టాలని ఇప్పటికే దాయాది దేశం పాకిస్తాన్, మరో పొరుగు దేశం చైనా తరచూ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాయి. వీటిని భారత్ సమర్ధవంతంగా తిప్పికొడుతోంది. ఇలాంటి పరిస్థితిలో ఈ రెండు దేశాలకు మరో దేశం తోడైంది. ఖలిస్తానీ తీవ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్‌కు వత్తాసు పలుకుతూ భారత్‌తో గిచ్చి కయ్యం పెట్టుకుంటోంది.నిజ్జర్ మొదటి వర్ధంతి సందర్భంగా కెనడా పార్లమెంట్ నివాళులర్పించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఖలిస్తానీ టైగర్ ఫోర్స్(కేటీఎఫ్) చీఫ్ హర్దీప్ సింగ్ నిజ్జర్ గతేడాది కెనడాలోని సర్రే ప్రాంతంలో ఓ గురుద్వారా ముందు జరిగిన కాల్పుల్లో మృతిచెందాడు. భారత్ విడుదల చేసిన 40 మంది తీవ్రాదుల జాబితాలో హర్దీప్ సింగ్ నిజ్జర్ పేరు కూడా ఉండడం గమనార్హం.నిజ్జర్‌ను హత్య చేసిన వారిలో నలుగురు భారతీయులు కరణ్ బ్రార్, అమన్‌దీప్‌సింగ్, కమల్ ప్రీత్‌సింగ్, కరణ్‌ప్రీత్‌సింగ్ నిందితులుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో తీవ్రవాది హత్యతో భారత్ హస్తం ఉందని కెనడా తీవ్ర ఆరోపణ చేసింది. ఈ ఆరోపణను భారత్ ఖండించింది. అప్పటి నుంచి భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇటీవల ఇటలీలో జరిగిన జీ7 సమ్మిట్‌లో ప్రధాని మోదీ, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్థిక సంబంధాలు, జాతీయ భద్రత విషయాల్లో భారత్ కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంతో సంబంధాలు ఏర్పర్చుకునే అవకాశం ఉందని ట్రూడో తెలిపారు.దీనిపై భారత్ కూడా స్పందించింది. వాంకోవర్‌లోని భారత కాన్సులేట్ జనరల్ 'ఎక్స్'లో ఓ పోస్టు పెట్టింది. 'ఉగ్రవాద ముప్పును ఎదుర్కొవడంలో భారత్ ముందంజలో ఉంది. అదీకాక, ఉగ్రవాద ముప్పు పరిష్కారానికి ప్రపంచ దేశాలో కలిసి పనిచేస్తాం. 1985లో ఎయిరిండియా విమానం 182 (కనిష్క)పై ఖలిస్తానీ ఉగ్రవాదులు చేసిన బాంబుదాడి ఘటనకు జూన్ 23తో 39 ఏళ్లు పూర్తవుతుంది. ఈ దాడి ఘటనలో 86 మంది చిన్నారులతోపాటు 329 మంది ప్రాణాలు కోల్పోయారు. ఖలిస్తానీ ఉగ్రవాదులు కనిష్క ఎయిరిండియా విమానంపై చేసిన బాంబు దాడిలో మృతిచెందిన వారికి స్మారకంగా నివాళులర్పిస్తాం. జూన్ 23న స్టాన్లీ పార్క్‌లోని సెపర్లీ ప్లేగ్రౌండ్‌లో జరిగే స్మారక కార్యక్రమంలో భారతీయులు పాల్గొని తీవ్రవాదానికి వ్యతిరేకంగా సంఘీభావం తెలపాలి' అని పేర్కొంది.

# తెరపైకి మరో 12 మంది నేతల పేర్లు

హైదరాబాద్, బీఆర్ఎస్ పార్టీకి చెందిన 13 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీగా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. సీఎం రేవంత్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే ఓ లీడర్, ఆ ఎమ్మెల్యేలతో రెగ్యులర్‌గా టచ్‌లో ఉంటున్నట్టు తెలుస్తున్నది. కబురు పంపిన వెంటనే పార్టీలో చేరేందుకు సదరు ఎమ్మెల్యేలను మానసికంగా సిద్ధం చేసినట్టు సమాచారం. అయితే ఒకరు..ఇద్దరు ఎమ్మెల్యేల చేరికలు కాకుండా ఏకంగా బీఆర్ఎస్ఎల్పీ విలీనం కోసం కావాల్సిన ఎమ్మెల్యేల సంఖ్య కోసం కాంగ్రెస్ పోకస్ పెట్టినట్లు తెలిసింది. అందుకే పార్టీ మారేందుకు రెడీగా ఉన్న ఆ 13 మంది ఎమ్మెల్యేలను వెయిటింగ్‌లో పెట్టినట్టు ప్రచారం ఉంది.కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్న 13 మంది ఎమ్మెల్యేల్లో ఎక్కువ మంది గ్రేటర్ హైదరాబాద్ పరిధి నుంచే ఉన్నట్లు తెలిసింది. ఆ లిస్టులో ఉన్న ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీలో ఉన్నప్పుడు రేవంత్‌తో కలిసి పనిచేసిన అనుభవం ఉంది. దీనితో సదరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు సుముఖంగా ఉన్నట్టు ప్రచారం ఉంది. దీనికి తోడు ప్రస్తుత పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీలో కొనసాగడం వల్ల రాజకీయంగా నష్టమని నిర్ణయానికి వచ్చి, పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పార్టీ మారితే వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతాయనే ఆశతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రెడీ అయినట్టు సమాచారం.అసెంబ్లీలో బీఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీ సీఎల్పీలో విలీనం కావాలంటే ఆ పార్టీకి ఉన్న 38 మంది ఎమ్మెల్యేల్లో 25 మంది పార్టీ మారాలి. అప్పుడే పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించదు. ఇప్పటివరకు ముగ్గురు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మధ్య గద్వాల ఎమ్మెల్యే బండ కృష్ణమోహన్‌రెడ్డి పార్టీ మారేందుకు రెడీగా ఉన్నట్లు ప్రచారం జరిగింది. దీంతో ఎమ్మెల్యేల సంఖ్య 4 కు చేరింది. అయితే పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్న 13 మంది ఎమ్మెల్యేలతో కలుపుకుంటే మొత్తం ఎమ్మెల్యేల సంఖ్య 17 కు చేరిందని సీఎంకు క్లోజ్‌గా ఉండే ఓ కాంగ్రెస్ లీడర్ వివరించారు. "విలీనం కోసం మరో 8 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఆ ఎమ్మెల్యేలతో మేం మాట్లాడుతున్నాం. నాలుగైదు రోజుల్లో మిగతా 8 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకుంటారు"అని సదరు లీడర్ అభిప్రాయపడ్డారు. అప్పటివరకు పార్టీ మారేందుకు రెడీగా ఉన్న 13 మంది గులాబీ ఎమ్మెల్యేలతో టచ్‌లో ఉండేందుకు ప్రత్యేకంగా ఒకరికి టాస్క్ అప్పగించినట్టు తెలిసింది.జూలై రెండో వారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను నిర్వహించే ఛాన్స్ ఉంది. ఈ లోపే అన్నీ అనుకున్నట్టుగా జరిగితే బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్ శాసనభాపక్షంలో విలీనం ప్రక్రియ పూర్తి చేయాలని సీఎం రేవంత్ టార్గెట్ పెట్టుకున్నట్టు తెలిసింది. కాస్త ఆసల్యమైతే సమావేశాల సమయంలోనైన విలీనం చేయాలని డెడ్‌లైన్ పెట్టుకున్నట్టు సమాచారం. అయితే ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రి పదవి ఇస్తేనే పార్టీ మారుతామని షరతులు పెట్టినట్లు తెలిసింది. దీంతో సదరు ఎమ్మెల్యేల డిమాండ్లను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారని, అక్కడి నుంచి వచ్చే ఆన్సర్ కోసం ఎదురుచూస్తున్నట్టు ప్రచారం ఉంది.

# ప్రతిపక్ష స్థానమైనా ఉంటుందా.....

హైదరాబాద్, నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష అన్నట్టు తయారైంది కేసీఆర్ పరిస్థితి. అధికారం ఉన్నపుడు ప్రతిపక్షం లేకుండా చేయాలనే ఆయన తపన చివరికి ఆయన్నే మింగేసేలా తయారైంది. 2014 నుంచి ఇతర పార్టీల్లో గెలిచిన వారిని నయానో.. భయానో బీఆర్ఎస్‌లో చేర్చుకుంటూ వచ్చారు. 2018లోపు దాదాపు తెలంగాణలో టీడీపీ లేకుండా చేశారు. ఈ తర్వాత 2023లోపు కాంగ్రెస్ ను కూడా ఖతం చేయాలని చూశారు. దాదాపు ప్రజల్లో కూడా ఆ అభిప్రాయం క్రియేట్ చేయడంలో సక్సెస్ అయ్యారు. అయితే.. రేవంత్ రెడ్డి చేతికి కాంగ్రెస్ పగ్గాలు వచ్చిన తర్వాత సీన్ మారిపోయింది. ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. ప్రజలు ఇచ్చిన ఓటమిని గౌరవించకుండా అవకాశం దొరికిన ప్రతిసారీ.. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది.. మరో 6 నెలల్లో కేసీఆర్ సీఎం అవుతారని చెప్పడం మొదలు పెట్టారు. నిజానికి సీఎం రేవంత్ రెడ్డి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడానికి ఇష్టపడలేదు. కానీ, ప్రభుత్వాన్నే కూల్చేస్తామంటే ఎవరికైనా తప్పదు.అందుకే కాంగ్రెస్ తో కలిసి నడుస్తామని అంటున్నవారిని రేవంత్ రెడ్డికి కలుపుకొని పోతున్నారు. బీఆర్ఎస్ 40 మంది ఎమ్మెల్యేలను గెలుచుకుంటే.. పార్లమెంట్ ఎన్నికల ముందు ఐదుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు. ఇప్పుడు మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ కూడా హస్తం కండువా కప్పుకున్నారు. పార్టీ ఓడిపోయిన తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రమాణ స్వీకారానికి మినహా అసెంబ్లీకి వచ్చింది లేదు. అయితే, ఇకపై వస్తానని ఆయన ప్రకటన చేశారు. కేసీఆర్ అసెంబ్లీలో అడుగు పెట్టేసరికి ఆయనకు ప్రతిపక్షహోదా కూడా దక్కేలా కనిపించడం లేదు. ఇప్పటికే కాంగ్రెస్ తో 20 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. మిగిలిన వారికి బీజేపీ గాలం వేస్తుందని తెలుస్తోంది. ప్రధాన ప్రతిపక్షంగా తామే ఉండాలని బీజేపీ గట్టిగా ప్రయత్నిస్తోంది. ఏది ఏమైనా రోజులు లేదంటే కొన్ని నెలల్లో అసెంబ్లీలో బీజేపీ కంటే బీఆర్ఎస్ తక్కువ సంఖ్యా బలానికి పడిపోతుందని గులాబీ నేతలే చెబుతున్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో చాలా స్థానాల్లో డిపాజిట్లు కూడా రాకపోవడంతో ఇక బీఆర్ఎస్ కు భవిష్యత్ లేదని ఫిక్స్ అయ్యారట. అందుకే ఎవరి దారి వారు చూసుకుంటున్నారని తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోవడం ఒక ఎత్తు అయితే.. ఓటమికి బీఆర్ఎస్ అధినేతే కారణమని ఆ పార్టీ నేతలు అంటున్నారు. కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఆయనే స్వయంగా ఓటు బ్యాంక్ సిఫ్ట్ చేశారనే వాళ్లు కూడా ఉన్నారు. దీంతో.. పార్టీకి భవిష్యత్ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే మెజారిటీ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డితో మంతనాలు మంతనాలు జరుపుతున్నారు.వారంతా హస్తం గూటికి చేరే అవకాశం ఉంది. మిగిలిన వారు టైం చూసి బీజేపీలో చేరే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. కేసీఆర్ ఫిరాయింపులను అడ్డుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించినా లాభం లేదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అధికారంలో ఉన్నపుడు పార్టీ నేతలకు అందుబాటులో లేకుండా.. ఎమ్మెల్యేలకు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకుండా.. ఇప్పుడు తలపట్టుకుంటే ప్రయోజనం ఏంటనే వారు కూడా ఉన్నారు. కనీసం అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినపుడైనా.. ప్రజల్లో తిరిగితే బాగుండేదనే అభిప్రాయాన్ని ఆ పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఓటమిని గౌరవిస్తున్నామని కూడా చెప్పకపోతే.. ప్రజలు ఆదరించరు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత అసెంబ్లీకి వెళ్లకుండా, ఒక ప్రెస్ మీట్ పెట్టకుండా, ప్రజల్లోకి వెళ్లకుండా.. లోక్‌సభ ఎన్నికల సమయానికి బస్సు యాత్ర చేస్తే ప్రజలు ఎందుకు నమ్ముతారు? గెలుపు ఓటములు పక్కన పెడితే.. ప్రతిపక్షమే లేకుండా చేయాలనే ప్రయత్నం ఇపుడు బీఆర్ఎస్ పార్టీని నిలువునా దహించేస్తుంది. చూస్తుండగా పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నా.. ప్రశ్నించే సాహసం చేయలేని పరిస్థితి కేసీఆర్ కు ఎదురైంది. ఒకవేళ ప్రశ్నిస్తే.. ఆ ప్రశ్నలకు ముందు కేసీఆరే సమాధానం చెప్పాలి.

# బ్రాండ్లపై ధరల బాంబు...

వరంగల్, తెలంగాణ ప్రభుత్వం మందుబాబులకు షాక్ ఇవ్వనుందా..? మద్యం ధరలను పెంచేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తోందా అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. ఓ పక్క రాష్ట్రంలో కావాల్సిన బ్రాండ్ల మద్యం, బీర్లు దొరకడం లేదని మందుబాబులు ఆందోళన చెందుతుంటే మరో పక్క మద్యం ధరలు పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. సాధారణంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రాష్ట్రంలో మద్యం ధరలు పెరుగుతూ ఉంటాయి. రెండేళ్ల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వం 2022లో మద్యం ధరలను పెంచింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం ధరలను పెంచేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సమాచారం.అన్ని బ్రాండ్ల లిక్కర్ ధరల మీద 20 నుంచి 25 శాతం వరకు ధరలు పెరిగే అవకాశం ఉంది. బీర్ల పైన రూ.10 నుంచి రూ.15 మేరకు పెరగనున్నట్లు తెలుస్తోంది. ధరలను పెంచినట్లయితే.. ఏటా ప్రభుత్వానికి మూడు నుంచి మూడున్నర వేల కోట్ల రూపాయల అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉంది. వాస్తవానికి ఈ ఏడాది మార్చిలోనే ధరలను పెంచాల్సి ఉండగా.. లోక్‌సభ ఎన్నికల కారణంగా వాయిదా పడినట్లు తెలుస్తోంది.ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వానికి ఏటా రూ.35వేల కోట్ల ఆదాయం వస్తోంది. ఇప్పుడు ధరలను పెంచితే ఏటా దాదాపు రూ.40వేల కోట్ల రూపాయల వరకు ఆదాయం రానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వచ్చిన ఆదాయాన్ని సంక్షేమ పథకాలకు వినియోగించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

# క్లినికల్ అవేర్ నెస్ వాక్

హైదరాబాద్: ఆరోగ్యకరమైన జీవితం అందరికీ అవసరం. హెల్తీగా ఉంటేనే ఏదైనా చేయగలం. అలాంటి ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించేందుకు ఇండియన్ ఫార్మాకోపియల్ అసోసియేషన్ కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ఫార్మా స్లైడ్ పేరిట క్లినికల్ అవేర్ నెస్ వాక్ నిర్వహించింది. జూలై 5 నుంచి 7 వరకు హైదరాబాద్ లో జరిగే 73వ ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ (ఐ.పి.సి)లో భాగంగా ఈ ఈవెంట్ చేపట్టారు. " రోల్ ఆఫ్ ఇండియన్ ఫార్మా ఫర్ గ్లోబల్ వెల్ బీయింగ్ " అనేది ఈ సారి ఐ.పి.సి థీమ్ గా నిర్ణయించారు. బంజారాహిల్స్ లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఫార్మసీ క్యాంపస్ లో నిర్వహించిన ఫార్మా స్లైడ్ ఈవెంట్ కు డాక్టర్ బి. పార్థసారథి రెడ్డి (ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, హెటిరో గ్రూప్ చైర్మన్, గౌరవ రాజ్యసభ సభ్యులు) ముఖ్య అతిథిగా హాజరైజెండా ఊపి క్లినికల్ అవేర్ నెస్ వాక్ ను ప్రారంభించారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**